RNI: TEL TEL /2019/12836

# అభ్యుదయం

The Pride of Telugu national daily



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ బుధవారం 5-8- 2026 సంపుటి : 6 సంచిక : 177 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00



## తెలుగుజాతి గర్వించేలా అమరావతి

- 2028 నాటికి నిర్మాణాలు పూర్తి
- అద్భుతంగా మంత్రులు, ఎమ్మెల్యే,ఎమ్మెల్సీల నివాసాలు
- ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపో నున్న సీఎం చంద్రబాబు
- మంత్రులు అనగాని, సవిత

2 లో



## తెలంగాణలో వర్షాలు పడకుండా క్షుద్రపూజలు

- మాజీమంత్రి హరీష్ రావుపై పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆరోపణలు

### భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి

# తుది మాస్టర్ ప్లాన్

## గ్లోబల్ సమిట్‌లో ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- డిసెంబరు 9, 10 తేదీల్లో సమిట్ నిర్వహణ
- స్కిల్స్ వర్సిటీ సమీపంలో పెట్టుబడుల సమిట్ వేదిక
- 30 వేల ఎకరాల్లో అన్ని హంగులతో ఫ్యూచర్ సిటీ
- అన్ని రంగాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక
- సిద్ధం చేస్తున్న సింగపూర్ మాస్టర్ ప్లాన్ నిర్మాతలు
- ఫార్చ్యూన్ 500 కంపెనీలను ఆకర్షించడమే లక్ష్యం
- శరవేగంగా సాగుతున్న ఎక్స్‌ప్రెస్ వే పనులు
- ఇక కంపెనీలతో సంప్రదింపులు ఫ్యూచర్ సిటీలోనే

మిగతా 2లో

హైదరాబాద్, **అభ్యుదయం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి సంబంధించి తుది మాస్టర్ ప్లాన్ దాదాపు పూర్తయింది. డిసెంబరులో నిర్వహించనున్న 'గ్లోబల్ సమిట్'లో ఈ మాస్టర్ ప్లాన్‌ను విడుదల చేయనున్నారు. రాష్ట్ర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక ప్రకారం ప్రపంచ స్థాయి నగరాన్ని నిర్మించాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. మాస్టర్ ప్లాన్ రూపొందించే పనిని సింగపూర్‌కు చెందిన సుర్బానా జురాంగ్కు సంస్థకు అప్పగించారు. 1950ల్లో సింగపూర్ మాస్టర్ ప్లాన్‌ను, 1971లో సింగపూర్ కాన్సెప్ట్ ప్లాన్‌ను రూపొందించారు. దాన్ని ఐదేళ్లకోసారి సమీక్షిస్తారు. అందులో భాగస్వాములుగా ఉన్న వ్యక్తులు ఇప్పుడు భారత్ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో భాగస్వాములు అయ్యారు. ఫార్చ్యూన్-500 కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాలనుకుంటే తెలంగాణనే మొదటి చాయిస్ అయ్యేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి అపార అవకాశాలు ఉండేలా వివిధ జోన్ల కింద ప్రత్యేక నిర్మాణాలు చేపడతారు. దేశంలో పారిశ్రామికంగా ఇదివరకు నిర్మించిన సిటీలు, హబ్‌లు అన్నీ 500 ఎకరాల్లోనే ఉన్నాయని, ఫ్యూచర్ సిటీ ఏకంగా 30 వేల ఎకరాల్లో రూపొందుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఒక సదస్సులో గుర్తు చేశారు. ఫ్యూచర్ సిటీని ఏఐ సిటీ, హెల్త్ సిటీ, నివాస ప్రాంతాలు, ఎడ్యుకేషన్ హబ్, ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్, కూలింగ్ సిస్టమ్స్‌తో కూడిన గ్రీన్ ఫార్మా హబ్, డేటా సెంటర్లు, జీసీసీల ఏర్పాటుకు

కంపెనీలు త్వరగా కార్యకలాపాలను ప్రారంభించేందుకు వీలుగా సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థను అందుబాటులోకి తెస్తారు. ఇప్పటికే కొన్ని ఫార్చ్యూన్-500 కంపెనీలు ఇక్కడ కార్యాలయాల ఏర్పాటుకు ముందుకొచ్చాయి. కొన్ని నిర్మాణ పనులను ప్రారంభించాయి. అమెజాన్ తమ అతి పెద్ద డేటా సెంటర్ పనులను ప్రారంభించింది. లైఫ్ సైన్సెస్ హబ్ కోసం నాగార్జున సాగర్ రోడ్డు నుంచి ప్రత్యేక రోడ్డు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే ఈ ప్రాంతంలో పలు అంతర్జాతీయ కంపెనీల శంకుస్థాపనలు జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.






## నగరంలో పెద్ద ఎత్తునకల్తీ మసాలాల తయారీ

- 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం
- 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు
- కల్తీ మసాలాలలో క్యాన్సర్ వంటి ప్రమాదాలు
- కల్తీలపై సిట్ ద్వారా దర్యాప్తు చేపడతాం
- ఇప్పటికే ముగ్గురు నిందితుల అరెస్టు
- నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ వెల్లడి

2లో

## అభ్యంతరకర పోస్టులు పెడితే

# ఫిర్యాదు చేయడం తప్పా

- డిసిపి ఆనంద్‌బాబును ఎందుకు బదిలీ చేశారు
- రాహుల్‌పై విమర్శలు చేస్తే ఇలాగే వదిలేస్తారా
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్‌పై కిషన్ రెడ్డి విమర్శలు




హైదరాబాద్, **అభ్యుదయం** ప్రధానమంత్రి నరేంద్రమోదీపై అభ్యంతరకర పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు చేయడం రాజ్యాంగ హక్కు అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మెటాపై కేసు నమోదు చేసిన డీసీపీ ఆనంద్ బాబుని తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసిందని పేర్కొన్నారు. మంగళవారం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం పని చేసిన ఆ అధికారిని సీఎం రేవంత్‌రెడ్డి శిక్షించారని తెలిపారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రేవంత్‌రెడ్డి ఆ డీసీపీని ట్రాన్స్‌ఫర్ చేశారని ఆరోపించారు. చట్టప్రకారం నడిచే అధికారులపై సీఎం వేటు వేస్తున్నారని ధ్వజమెత్తారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఫోన్‌ట్యాపింగ్ చేసి అధికార దుర్వినియోగం చేసిందని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం అదే తరహాలో వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై సోషల్ మీడియా

- మిగతా 2లో పేజిలో

## నాన్ ఆక్వా జోన్ కూ రాయితీ విద్యుత్

- యూనిట్ రూ.1.50 చొప్పున ఈ నెల నుంచే అమలు
- ఆఫ్ షైల్ పొగాకుపై కిలోకు రూ.10 మద్దతు
- ఎల్ నినో సంక్షోభ నివారణ ప్రణాళికతో రైతుల వద్దకు
- ఆగస్టు 7 నుంచి రైతులకు అవగాహన కార్యక్రమాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు



మిగతా 2లో

## తెలుగుజాతి గర్వించేలా అమరావతి

అమరావతి, : తెలుగు జాతి గర్వించేలా రాజధాని అమరావతిని సీఎం చంద్రబాబు నిర్మిస్తున్నారని, 2028 ఆగస్టు నాటికి మొదటి విడత నిర్మాణాలు పూర్తి చేస్తామని రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఎస్.సవిత తెలిపారు. అబద్ధపు పునాదులపై ఏర్పడిన వైసీపీ ఆనాడు అమరావతి గ్రాఫిక్స్ అని తప్పుడు ఆరోపణలు చేసి పబ్బం గడుపుకుందన్నారు. గ్రాఫిక్స్ కు, వాస్తవాలకు జగన్ కు తేడా తెలియదా అని ప్రశ్నించారు. జగన్ విధ్వంసపు క్రెడిట్ ఎవ్వరికీ అక్కర్లేదని, తమ ప్రభుత్వానికి అభివృద్ధి అని స్పష్టం చేశారు. చదువు గురించి జగన్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని, స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీలో చదువుకున్న మంత్రి నారా లోకేశ్ తో ఆయనకేంటి పోలికని ఎద్దేవా చేశారు. రాజధాని అమరావతి పనులను మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, ఎస్.సవిత మంగళవారం పరిశీలించారు. తొలుత మంత్రుల నివాసాలను తరవాత సచివాలయం, హెచ్ ఓడీ ఐకానిక్ టవర్లను, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల టవర్లను పరిశీలించారు. ఇప్పటికే పూర్తయిన మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాసాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలపై మంత్రులు ఆనందం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా తమను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ముందుగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, అబద్ధపు పునాదులపై ఏర్పడిన వైసీపీ అమరావతిలో గ్రాఫిక్స్ నిర్మాణాలంటూ తప్పుడు ప్రచారాలు చేసిందన్నారు. మంత్రి నారా లోకేశ్ ఎందుకు రాజీనామా చేయాలని వైసీపీనుద్దేశించి మంత్రి అనగాని ప్రశ్నించారు. విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చినందుకా, రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నందుకా అని నిలదీశారు. మెగా డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ హితవు పలికారు.

జగన్ ది విధ్వంసం... మాది అభివృద్ధి...

ప్రపంచం మెచ్చేలా గ్రీన్ ఫీల్డ్ రాజధానిని సీఎం చంద్రబాబు నిర్మిస్తుండడం చూసి జగన్ ఓర్వలేకపోతున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. జగన్ ది విధ్వంసం క్రెడిట్ అని, తమ ప్రభుత్వానికి అభివృద్ధి క్రెడిట్ అని అన్నారు. రప్పా రప్పా నరకడం, విధ్వంసం, దోపిడీ, అరాచకం ఇవి జగన్ క్రెడిట్ అని అన్నారు. ఆ క్రెడిట్ ను ఎవ్వరూ ఆశించరన్నారు. ప్రజలు ఛీ కొట్టడంతో ఇప్పుడు మావిగన్ అంటూ మరో డ్రామా ఆడుతున్నారన్నారు. మావిగన్ ఎక్కడుందో కూడా తెలియని అజ్ఞాని జగన్ అని విమర్శించారు. నిరసనల పేరుతో రాష్ట్రంలో జగన్, వైసీపీ నాయకులు విధ్వంసం సృష్టిస్తున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నగరంలో పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ

హైదరాబాద్,ఆగస్ట్4: ఆహార కల్తీకి పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్న హెచ్ -ఫాస్ట్ అధికారులు భారీ ఆపరేషన్ నిర్వహించి పెద్ద ఎత్తున మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేపట్టి 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నట్టు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు నిర్వహించి.. 25.3 టన్నుల కల్తీ మసాలా దినుసులు, 89.15 టన్నుల ముడిపదార్థాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. 3 క్రిమినల్ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్టు చెప్పారు. సింథటిక్ రంగులు, క్లాత్ డైలు, టాల్కమ్ పౌడర్లు, ఇండస్ట్రియల్ కలర్స్, రైస్ బ్రాన్ అయిల్ నకిలీ మసాలాల్లో వినియోగించినట్టు గుర్తించామన్నారు. కల్తీ మసాలాల వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. కల్తీ ఆహార పదార్థాల కేసులపై త్వరలో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేస్తామని సజ్జనార్ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ కల్తీ మసాలా తయారీముఠా కేసులో హైదరాబాద్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో సిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రకటించారు. ప్రమాదకర రసాయనాలతో టన్నుల మసాలా దినుసులను తెలుగు రాష్ట్రాలకు ఈ ముఠా సరఫరా చేస్తోందని తెలిపారు. సిట్ ఏర్పాటు చేసి సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై హెచ్ -ఫాస్ట్ మెరుపు దాడులు చేసిందని సీపీ పేర్కొన్నారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. 89 టన్నులకుపైగా ముడి పదార్థాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కల్తీ మసాలాల నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపామని వెల్లడించారు. కల్తీ ఆహారం వల్ల కాలేయం, మూత్రపిం డాలకు ముప్పు పొంచి ఉందని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మసాలాలతో క్యాన్సర్, అలర్జీలు, జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఊ- ఈం÷ ఏర్పడిన 140 రోజుల్లో 659 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించామని అన్నారు. 202 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 246 టన్నుల కల్తీ ఆహారాన్ని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ప్రజలు అనుమానాస్పద ఆహారంపై వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

## తెలంగాణలో వర్షాలు పడకుండా క్షుద్రపూజలు

హైదరాబాద్,ఆగస్ట్4: బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్ రావుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో వర్షాలు పడకూడదని, కరువు రావాలని కోరుకుంటూ ఆయన క్షుద్ర పూజలు చేశారని మహేశ్ గౌడ్ ఆరోపించారు. అందుకు తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అరుంధతి సినిమా తరహాలో ఆయన పూజలు నిర్వహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఈ ఏడాది మార్చి 2న తమిళనాడులోని తిరుచ్చికి, జూన్ 1న కర్ణాటకలోని శివమొగ్గకు వెళ్లారని.. ఆ తేదీల్లో ఆయన ఎక్కడ ఉన్నారో ప్రజలకు వివరించాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు.తిరుపతికి వెళ్లినప్పుడు మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. అఘోరీ ఆలయానికి వెళ్లిన విషయాన్ని ఎందుకు గోప్యంగా ఉంచారని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం కోసం దేవుడిని ప్రార్థించడం సహజమని.. కానీ మాజీ మంత్రి మాత్రం ప్రజలకు కీడు జరగాలని పూజలు చేశారని విమర్శించారు. తన రాజకీయ స్వార్థం కోసమే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై నిజాలు బయటపెట్టినందుకే అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్‌లకు లీగల్ నోటీసులు పంపించారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. యాదగిరిగుట్టకు వెళ్లి పొర్లు దండాలు పెట్టి మరీ ఏం చేశారో ప్రజలకు హరీశ్ రావు చెప్పాలని ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. గతంలో మంత్రాలు, తంత్రాల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన ఘటనలు ఉన్నాయని, దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఇలాంటి ఆచారాలను బలంగా నమ్ముతారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

# నాన్ ఆక్వా జోన్ కూ రాయితీ విద్యుత్

అమరావతి, : ఈ నెల నుంచే నాన్ ఆక్వా జోన్ లో ఉన్న ఆక్వా రైతులకూ రాయితీపై విద్యుత్ అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆక్వా జోన్ పరిధిలో ఇస్తున్నట్లే నాన్ ఆక్వా జోన్ లో ఉన్న రైతులకూ యూనిట్ విద్యుత్ ను రూ.1.5కే ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ నెల నుంచి దీనిని అమలు చేయాల్సిందిగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. దీంతో ఇక జోన్లకు మాత్రమే పరిమితం కాకుండా ఆక్వా రైతులందరికీ రాయితీ విద్యుత్ అందుబాటులోకి రానుంది. ఈ నిర్ణయంతో 12,500 మంది ఆక్వా రైతులకు లబ్ది కలగనుంది. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం, లోటు వర్షపాతం, పంటల సాగు, జల వనరులు తదితర అంశాలపై వ్యవసాయ శాఖతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఎల్ నినో సంక్షోభ నివారణ ప్రణాళికతో రాష్ట్రంలోని ప్రతీ రైతు వద్దకు వెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. దీనికి సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, రైతులు అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ ప్రణాళికల్ని వారికి వివరించాలని సూచించారు. ఆగస్టు 7వ తేదీ నుంచి రైతులకు అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఎల్ నినో కారణంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో అక్టోబర్ మాసం వరకూ లోటు వర్షపాతం నమోదయ్యే సూచనలున్న నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ ప్రణాళికలు అనుసరించేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. ప్రత్యేకించి పీఎండీఎస్ విధానంలో సాగు చేసేందుకు ఉన్న అవకాశాలను రైతులకు వివరించేలా రైతుల వద్దకు వెళ్లాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఎల్ నినో లాంటి తీవ్ర వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో స్పష్టమైన విధానాన్ని రైతులకు అందించాలని అన్నారు. రైతు యాప్ ద్వారా పూర్తి సమాచారాన్ని క్షేత్రస్థాయిలో రైతులకు వేగంగా అందించాలని స్పష్టం చేశారు. వర్షపాతం తగ్గి, సాగు విస్తీర్ణం పెరుగుతోందని క్షేత్రస్థాయిలో వస్తున్న ఈ మార్పులకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎల్ నినో ఎఫెక్ట్ మిటిగేషన్ యాక్షన్ ప్లాన్ పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. పశువుల దాణా విషయంలోనూ వీబీ జీ రామ్ జీ అనుసంధానించాలన్నారు.

ఆఫ్ స్టైల్ పొగాకు రైతును ఆదుకునేందుకు రూ.94 కోట్లు:

ఆఫ్ స్టైల్ పొగాకుపై కిలోకు రూ.10 మద్దతు ధర ఇచ్చేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రేపటి నుంచే ఇది అమల్లోకి రావాలని సీఎం దిశానిర్దేశం చేశారు. 94 మిలియన్ కేజీల ఆఫ్ స్టైల్ పొగాకును కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. దీని ద్వారా 44 వేల మంది రైతులకు ప్రయోజనం కలుగుతుందని స్పష్టం చేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం, టొబాకో బోర్డు, రైతులు సహా 5గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసి సమీక్షించాలని సీఎం నిర్దేశించారు. అలాగే ఎఫ్ సీవీ పొగాకు కొనుగోళ్లు ప్రస్తుతం 48.27 మిలియన్ కేజీల కొనుగోళ్లు జరిగాయని అధికారులు వివరించారు. రైతులను ఆదుకునేలా బ్యారెల్ కు రూ.50 వేల రుణం ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. ఆక్వా సంక్షోభాన్ని నివారించేలా రొయ్య మేత ధరల నియంత్రణపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు.

. రాయలసీమను ఉద్యాన హబ్ గా తీర్చిదిద్దే అంశంపై వేగంగా ప్రణాళికలు అమలు చేయాలని సీఎం సూచించారు. త్వరలోనే 201 ఉద్యాన క్లస్టర్లను ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఇక నుంచి ప్రతీ మంగళవారం వ్యవసాయం, అనుబంధ రంగాలపై, ఎల్ నినో ప్రభావం నియంత్రణా చర్యలపై సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షకు మంత్రి కె.అచ్చెన్నాయుడు, సీఎస్ సాయి ప్రసాద్, వ్యవసాయ, జల వనరులు, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## అభ్యంతరకర పోస్టులు పెడితే ఫిర్యాదు చేయడం తప్పా

(మొదటి పేజి (తరువాయి)

సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ మద్దతుతో ఉన్న టీవీకే ప్రభుత్వంలో... సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రతిపక్ష నేతను అరెస్ట్ చేశారని తెలిపారు. మరి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ కేసులు నమోదు చేసిన అధికారులను శిక్షిస్తోందని అన్నారు. రేపు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కూడా ఇలానే వదిలేస్తారా..? అని ప్రశ్నించారు. సింగరేణికి మూడు కోల్ బ్లాక్‌లు కేటాయించామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మణుగూరు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించామని ప్రకటించారు. వేలంలో పాల్గొనేందుకు అనేకమంది ముందుకొచ్చారు కానీ.. సింగరేణి కష్టాలను దృష్టిలో ఉంచుకునే కేటాయించినట్లు వివరించారు. నైనీ, తాడిచర్ల బ్లాక్-2, మణుగూరు బ్లాక్‌లను.. సింగరేణికి కేటాయించడం మంచి పరిణామమని పేర్కొన్నారు. కొత్త బ్లాక్‌ల కేటాయింపుతో సింగరేణికి కొత్త ఆశలు వస్తాయని తెలిపారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ సింగరేణిని దోచుకున్నాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు.

## తమిళనాట రాజకీయ రచ్చ..త్రిషపై పరోక్ష విమర్శలు

చెన్నై,ఆగస్ట్4 తమిళనాడులో సీఎం విజయ్, సినీ నటి త్రిషపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన కేసులో అరెస్టయిన ఉదయనిధి స్టాలిన్‌ను పోలీసులు విడుదల చేశారు. పోలీసులు ఉదయనిధి స్టాలిన్‌ను సెంగిపట్టి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి సుమారు గంటన్నరపాటు విచారించిన అనంతరం విడుదల చేశారు.కావేరి జలాల అంశంపై జరిగిన సభలో ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు నటి త్రిషను ఉద్దేశించినవిగా విమర్శలు రావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం ఆయనను చెన్నైలోని నివాసం నుంచి అదుపులోకి తీసుకున్నారు. ఈ చర్యను సవాల్ చేస్తూ డీఎంకే మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా, విచారణ అనంతరం ఉదయనిధిని విడుదల చేయాలని, తదుపరి విచారణ వరకు బలవంతపు చర్యలు తీసుకోవద్దని కోర్టు ఆదేశించింది. కావేరీ జలాల అంశం ప్రస్తుతం తమిళనాడులో హాట్‌టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో తంజావూరులో జరిగిన నిరసన ప్రదర్శనలో నటి త్రిషను ఉద్దేశించి డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఉదయనిధిని అరెస్ట్ చేశారు. విచారణ నిమిత్తం ఆయనను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కావేరీ నదీ జలాల అంశంపై సోమవారం జరిగిన నిరసన ప్రదర్శనలో ఉదయనిధి మాట్లాడుతూ.. విజయ్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. డెల్టా రైతుల ప్రయోజనాలను కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఆయన ప్రసంగిస్తోన్న సమయంలో పలువురు కార్యకర్తలు త్రిష, త్రిష అంటూ నినాదాలు చేశారు. ఆ నినాదాల మధ్యనే తన ప్రసంగాన్ని కొనసాగించిన ఉదయనిధి పరోక్షంగా నటి ప్రస్తావన తెచ్చారు. ఆమె గురించి ద్వంద్వార్థం ధ్వనించేలా అనుచితంగా మాట్లాడారు. అయితే తాను చెప్పింది కావేరీ గురించేనని ఆయన వివరణ ఇచ్చారు. దీంతో ఉదయనిధి వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 'ఇవి అసహ్యమైన వ్యాఖ్యలు. ఎవరిపైనా ఇలాంటి అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం ఆమోదయోగ్యం కాదు. డీఎంకే దిగజారుతున్న రాజకీయ ప్రమాణాలకు ఈ మాటలు నిదర్శనం' అని టీవీకే నేతలు మండిపడ్డారు. భాజపా నేతలు కూడా ఈ వ్యాఖ్యలను ఖండించారు. ఇది సిగ్గుచేటు ప్రవర్తన అని తప్పుపట్టారు. ఉదయనిధి తీరుపై టీవీకే పార్టీ.. జాతీయ మహిళా కమిషన్‌ను ఫిర్యాదు చేసింది. ఆయన వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకొని, చర్యలు చేపట్టాలని కోరింది. అలాగే ఉదయనిధి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది.

## భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి తుది మాస్టర్ ప్లాన్

(మొదటి పేజి (తరువాయి)

అనుగుణంగా తీర్చిదిద్దుతారు.

సినిమా పరిశ్రమకు, పరిశోధనలకు కూడా అవకాశం కల్పిస్తారు. విమానాశ్రయం నుంచి మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్‌తో పాటు ప్రజా రవాణాను ప్రోత్సహించేందుకు వీలుగా రవాణా మార్గాలను అభివృద్ధి చేస్తారు. కంపెనీలు త్వరగా కార్యకలాపాలను ప్రారంభించేందుకు వీలుగా సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థను అందుబాటులోకి తెస్తారు. ఇప్పటికే కొన్ని ఫార్చ్యూన్-500 కంపెనీలు ఇక్కడ కార్యాలయాల ఏర్పాటుకు ముందుకొచ్చాయి. కొన్ని నిర్మాణ పనులను ప్రారంభించాయి. అమెజాన్ తమ అతి పెద్ద డేటా సెంటర్ పనులను ప్రారంభించింది. లైఫ్ సైన్సెస్ హబ్ కోసం నాగార్జున సాగర్ రోడ్డు నుంచి ప్రత్యేక రోడ్డు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే ఈ ప్రాంతంలో పలు అంతర్జాతీయ కంపెనీల శంకుస్థాపనలు జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ(ఎ?ఫసీడీఏ) కార్యాలయ భవనాన్ని ఇటీవలే సీఎం ప్రారంభించారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టే దేశీయ, విదేశీ కంపెనీలతో సంప్రదింపులు ఇక్కడి నుంచే నిర్వహిస్తారు. గడిచిన రెండున్నరేళ్లలో హైదరాబాద్‌కు 200కు పైగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు వచ్చాయి. దేశంలోనే అత్యంత వేగంగా జీసీసీలను ఆకర్షిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. జీసీసీల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఫ్యూచర్ సిటీలో ప్రత్యేక జీసీసీ హబ్‌ను ఏర్పాటు చేయాలని సీఎం ఇప్పటికే అధికారులను ఆదేశించారు.

### డిసెంబరు9,10 తేదీల్లో సమ్మిట్

రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది డిసెంబరు 8, 9 తేదీల్లో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించింది. ఆ సదస్సులో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు



పలు కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. కొన్ని కంపెనీలు కార్యకలాపాల నిర్వహణ స్థాయికి వెళ్లగా కొన్ని కంపెనీలు కార్యాలయాల భవనాలకు శంకుస్థాపనలు చేశాయి. ఈ ఏడాది డిసెంబరు 9, 10 తేదీల్లో గ్లోబల్ సమిట్‌ను నిర్వహిస్తున్నారు. గత ఏడాది అమెజాన్ వెబ్ సర్వీసట?సకు దగ్గర్లో నిర్వహించారు. ఈసారి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ ప్రాంగణానికి దగ్గర్లో ఏర్పాట్లు చేస్తున్నారు.

### శరవేగంగా గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే పనులు

రంగారెడ్డి అర్బన్, ఆగస్టు4(ఆంధ్రజ్యోతి): ఫ్యూచర్ సిటీ వేగవంతమైన అభివృద్ధి కోసం ప్రభుత్వం మొదటగా రోడ్ నెట్‌వర్క్‌పై దృష్టి సారించింది. ఓఆర్ఆర్ నుంచి ఫ్యూచర్ సిటీ మీదుగా ఆర్ఆర్ఆర్‌కు గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తోంది. ఓఆర్ఆర్-13 నుంచి అమన్‌గల్ మండలం ఆకు తోటపల్లి వరకు మొత్తం 41.5 కిలోమీటర్ల రోడ్డు నిర్మిస్తారు. దీనికి రతన్ టాటా రోడ్డుగా నామకరణం చేశారు. ఈ ప్రాజెక్టు విలువ రూ.4,030 కోట్లు. కంట్రోల్ కారిడార్, సర్వీసు రోడ్డు, భవిష్యత్‌లో మెట్రో రైల్ మార్గం వేసేందుకు వీలుగా ఏర్పాట్లు ఉంటాయి. 300 అడుగుల వెడల్పుతో ఆరు లేన్ల ఎక్స్‌ప్రెస్ వే నిర్మిస్తారు.

అభ్యుదయం
The Pride of Telugu national daily
బుధవారం 5-8-2026

## పొగాకు రైతుల కోసం
# అంటూ..జగన్ రాజకీయం

**తక్కువ ధరక బియ్యం పంపిణీ కార్యక్రమంలో మంత్రి దుర్గేశ్**



ఏలూరు,ఆగస్ట్4, తన ఉనికిని కాపాడుకోవడానికి జగన్ పొగాకు రైతుల కోసం అంటూ రాజకీయ యాత్ర చేపడుతున్నారని మంత్రి కందుల దుర్గేశ్ విమర్శించారు. నిడదవోలు తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్‌లో తక్కువ ధరకు బియ్యం పంపిణీ కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేద ప్రజలకు కూడా తక్కువ ధరకు నాణ్యమైన బియ్యం అందిస్తున్నా మన్నారు. గత ప్రభుత్వంలో సన్న బియ్యం ఇస్తామని చెప్పి అవి అడిగితే బూతులు తిట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఇది రైతు ప్రభుత్వమని... ధాన్యం కొనుగోలు చేసిన గంటల్లోనే నగదు జమ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు ఎప్పుడైనా గిట్టుబాటు ధర ఇచ్చారా అంటూ ఆయన ప్రశ్నించారు. మంత్రి దుర్గేశ్ స్వయంగా తూకం వేసి బియ్యాన్ని ప్రజలకు అందించారు. కార్యక్రమంలో డీఎస్ఓ పార్వతి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, తహసీల్దార్ నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా

**12మంది ప్రయాణికులకు గాయాలు**

ఏలూరు,ఆగస్ట్4(ఆర్ఎన్ఎ): ఉంగుటూరు మండలం తేలప్రోలు వద్ద జాతీయ రహదారిపై మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చెన్నై నుంచి విశాఖపట్నం వైపు సుమారు 25 మందికి పైగా ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు తేలప్రోలు సమీపానికి చేరుకోగానే అదుపుతప్పి రోడ్డుకు మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సుమారు 12 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు కాగా, మరికొందరికి స్వల్పగాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అంబులెన్సులో సమీప ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సు వెనుక నుంచి వస్తున్న ఓ ఆయిల్ ట్యాంకర్ బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో లారీ డ్రైవర్ కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో అతడిని కూడా చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఆయిల్ ట్యాంకర్‌లో సుమారు 400 లీటర్ల డీజిల్ ఉంది. ఈ డీజిల్ ట్యాంక్‌కి షార్ట్ సర్క్యూట్ అయ్యి ఉంటే ప్రమాద స్థాయి తీవ్రంగా ఉండేది. సమాచారం అందుకున్న గన్నవరం డీఎస్పీ ధర్మేంద్ర, హనుమాన్ జంక్షన్, ఆత్కూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# చురకుగా నైరుతి కదలికలు

**ఎల్లో హెచ్చరిక జారీ చేసిన వాతావరణశాఖ**

హైదరాబాద్,ఆగస్ట్4(ఆర్ఎన్ఎ): నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. వీటి ప్రభావంతో హైదరాబాద్‌లో మోస్తరు నుంచి భారీ వర్షం కురసే అవకాశముందని వాతావరణ కేంద్రం ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా ఆకాశం మేఘావృతమై ఉంటుందని, అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురుస్తాయని పేర్కొంది. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో నిన్న ఉత్తర తెలంగాణతో పాటు హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. కామారెడ్డిలో అత్యధికంగా 18.2 సెంటీ మీటర్లు, వికారాబాద్, సంగారెడ్డిలో భారీ వర్షపాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు.

## మరో బాదుడుకు సిద్ధం అవుతున్న ట్రంప్




వాషింగ్టన్,ఆగస్ట్4: వలసలపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ సర్కారు మరో వీసా ఫీజును తెరపైకి తెచ్చింది. బడా కార్పొరేషన్ల హెచ్-1బీ, ఎల్-1 పిటిషన్ల రెన్యువల్స్‌పై అదనపు ఫీజు విధించేలా ప్రతిపాదనలను సిద్ధం చేస్తుంది. ఈ దిశగా 9-11 రెస్పాన్స్ అండ్ బయోమెట్రిక్ ఎంట్రీ-ఎగ్జిట్ ఫీజును వీసా రెన్యూవల్స్‌కు వర్తించేలా రూపొందించిన నిబంధనలు తుది రూల్ మేకింగ్ దశకు చేరుకున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇది అమల్లోకి వస్తే కంపెనీలకు హెచ్-1బీ వీసాదారులను కొనసాగించడం మరింత భారంగా మారుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. సగానికి పైగా హెచ్-1బీ వీసాదారులు, ఎల్-1వీ వీసాదారులు ఉన్న అమెరికన్ కంపెనీలపై ఈ అదనపు ఫీజును విధించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ, కార్మిక శాఖ, విదేశాంగ శాఖ కసరత్తు చేస్తున్నాయి. ప్రస్తుతం ఇలాంటి బడా సంస్థలు కొత్త విదేశీ వర్కర్లను స్పాన్సర్ చేసే సమయంలో హెచ్-1బీ, ఎల్-1 పిటిషన్లపై అదనంగా 4 వేల డాలర్ల ఫీజును చెల్లిస్తున్నాయి. ఇకపై విదేశీ ఉద్యోగిని కొనసాగించేందుకు చేసే రెన్యూవల్స్ విషయంలోనూ ట్రంప్ సర్కారు అదనపు ఫీజు విధించే అవకాశం ఉంది. అమెరికా పౌరసత్వ, వలస సేవల శాఖ లెక్కల ప్రకారం, ప్రభుత్వం జారీ చేసే హెచ్-1బీ అనుమతుల్లో అధిక శాతం రెన్యువల్స్‌కు సంబంధించినవే. 2025 సెప్టెంబర్ 30తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 4.06 లక్షల హెచ్-1బీ అప్లికేషన్లను ఆమోదించగా వాటిల్లో 71 శాతం రెన్యూవల్స్‌కు సంబంధించినవేనని తేలింది.

# అగమ్య గోచరంగా ప్రభుత్వాసుపత్రులు

**ప్రత్యేక వైద్యసేవలు అందక ప్రజల ఇక్కట్లు**

**కమిషనర్ లేక గాలిలో దీపంలా వైద్యవిధాన పరిషత్**

**సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు**

హైదరాబాద్,ఆగస్ట్4(ఆర్ఎన్ఎ):తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వాస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శిం చారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు అవస రమైన గైనకాలజీ, ఆర్థోపెడిక్, యూరాలజీ, పీడి యాట్రిక్ తదితర ప్రత్యేక వైద్య సేవలను అందించే తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిస్థితి కమిషనర్ లేక గాలిలో దీపంలా మారడం శోచనీయమని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హరీశ్‌రావు పోస్టుపెట్టారు. గత రెండు నెలలుగా పూర్తిస్థాయి అధికారి లేకపోవడంతో ÷ఎఖ పరిధిలోని ఎంసీహె చ్, జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, సీహెచ్సీ మొత్తంగా 184 ఆస్పత్రుల పరిస్థితి అగమ్యగోచ రంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్పత్రుల పనితీరు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వైద్యుల హాజరు, ల్యాబ్ పరీక్షలు, మందుల లభ్యత తదితర అంశాలను పర్యవేక్షించే అధికార యంత్రాంగమే లేకుండా పోయిందని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. దీంతో ఒకవైపు వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

మరోవైపు కాంగ్రెస్ పాలనలో ప్రజలు సరైన వైద్య సేవలు అందక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది వేతనాలు, సర్వీస్ సమస్యలు సహా ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ÷ఎఖని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా మార్చి ప్రభుత్వంలో విలీనం చేయాలని తమ హయాంలో నిర్ణయించామని ప్రస్తావించారు. దాదాపు మూడేళ్లు గడుస్తున్నా సర్వీసు నిబంధనలు రూపొందించక పోవడం, లక్ష్యం కార్యరూపం దాల్చకపోవడం దురదృష్టక రమని హరీశ్‌రావు అన్నారు. దీంతో వైద్యులు, వైద్య సిబ్బంది తీవ్ర నిరాశకు గురవుతున్నారని చెప్పుకొచ్చారు. ఇదే విషయమై ఉద్యోగులు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా లాభం లేకుండా పోతుందని తెలిపారు. రో÷-లడెక్కి నిరసనలు తెలియచేస్తున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడాలని డిమాండ్ చేశారు.

వెంటనే డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌కు సంబంధించి వెంటనే కమిటీ వేసి సర్వీస్ నిబంధనలు, మార్గదర్శకాలు రూపొందించాలని, తక్షణమే పూర్తిస్థాయి అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# పార్లమెంట్‌లో ముఖం చాటేస్తున్న మోడీ

**అయోధ్ విరాళాలపై ప్రకటన చేయాల్సిందే**

**కాంగ్రెస్ ఎంపి మల్లు రవి తీవ్ర విమర్శలు**

న్యూఢిల్లీ,ఆగస్ట్4: అయోధ్య రామమందిరం విరాళాల చోరీపై సభలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటన చేయాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. అయోధ్య రామ మందిరానికి భక్తులు ఇచ్చిన విరాళాలు దుర్వినియోగ మయ్యాయని తెలిపారు. వీటిపై సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. మంగళవారం ఢిల్లీలో మల్లు రవి మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై చర్చించే వేదిక పార్లమెంట్ అని చెప్పుకొచ్చారు. ఒక్కరోజు కూడా పార్లమెంట్ పని చేయకుండా వాయిదాలు ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించారు. పార్లమెంట్ మోదీ ప్రభుత్వానికి ఒక ఆటస్థలంగా మారిందని ధ్వజమెత్తారు. సభలో ఏ మాత్రం చర్చలేకుండా బిల్లులు ఆమోదించుకుంటున్నారని మల్లు రవి ఆగ్రహించారు. పార్లమెంట్ నడవకపోగా వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు రాజీనామా చేసిన నియోజకవర్గంలో కమలం పార్టీ అభ్యర్థి ఓడిపోయారని ఎద్దేవా చేశారు. ప్రధాని, కేంద్ర హోంమంత్రి, ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించక పోవడంతోనే బీజేపీకి వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. మూడు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగితే బీజేపీ ఒక చోట మాత్రమే గెలిచిందని మల్లు రవి అన్నారు. బీజేపీ త్వరలో భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని శాంతియుతంగా ఆందోళన చేసిన విద్యార్థులపై పె÷-లలెట్ గన్స్ ప్రయోగించారని మండిపడ్డారు. ఈ విషయంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభలో వివరణ ఇవ్వాలని మల్లు రవి డిమాండ్ చేశారు.

## నిమ్స్‌లో చికిత్స పొందుతున్న
# యువతి పట్ల అసభ్య ప్రవర్తన

**అటెండర్ తీరుపై పోలీసులకు ఫిర్యాదు**

హైదరాబాద్,ఆగస్ట్: నగరంలోని పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో దారుణం జరిగింది. రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స కోసం వచ్చిన యువతిపై ఓ వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించడం కలకలం రేపుతోంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రమాదంలో యువతికి రెండు కాళ్లు విరగడంతో ఆమెను కుటుంబసభ్యులు నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతున్న సమయంలో తెల్లవారుజామున 3 గంటల నుంచి 4 గంటల మధ్యలో పక్క బెడ్‌లో ఉన్న మరో రోగి అటెండెంట్ యువతిపై అసభ్యంగా ప్రవర్తించాడు. వ్యక్తి తీరుతో యువతి తీవ్ర భయాందోళనకు గురైంది. వెంటనే జరిగిన విషయాన్ని యువతి మరుసటి రోజు తన కుటుంబ సభ్యులకు తెలియజేసింది. ఈ విషయంపై యువతి తండ్రి, ఆర్ఎంపీ వైద్యుడు.. పోలీసులను ఆశ్రయించారు. యువతి తండ్రి, బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడి వివరాలను సేకరించే పనిలో ఉన్నారు.

## గుండ్లకమ్మ అటవీ ప్రాంతంలో పెద్దపులి మృతి కేసు

**అనుమానంతో ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

గుంటూరు,ఆగస్ట్4: మార్కాపురం జిల్లా గిద్దలూరు అటవీ డివిజన్, రాచర్ల బీట్‌లో ఉన్న గుండ్లకమ్మ అటవీ ప్రాంతంలో పెద్దపులి మృతి కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. గిద్దలూరుకు చెందిన అంజి, నంద్యాల జిల్లాకు చెందిన వీరాంజనేయులును గుంటూరు జిల్లా మేడికొండూరులో అరెస్ట్ చేశారు. ఆపై వారిద్దరినీ గిద్దలూరుకు తరలించారు. పెద్దపులి మృతిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీరియస్ అయిన విషయం తెలిసిందే. పారదర్శక విచారణ చేపట్టాలని అటవీ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 20 రోజుల క్రితం మార్కాపురం జిల్లా గిద్దలూరు అటవీ ప్రాంతంలో ఉచ్చులో పడి పెద్దపులి మృతి చెందింది. కొందరు వ్యక్తులు పులి కాళ్లను నరికి గోళ్లను ఎత్తుకుపోవడం కలకలం రేపింది. పులి మరణంపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పవన్ స్పందించారు. పెద్దపులి మృతి ఆదోళన కలిగించిందన్నారు. పులి మరణం వెనుక ఉన్న కారణాలను వెలికి తీయాలని, దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు.

## ట్రంప్ సుంకాల
# నిర్ణయాలపై చిక్కులు

**న్యాయస్థానాల్లో సవాల్ చేసిన 25 రాష్ట్రాలు**

వాషింగ్టన్,ఆగస్ట్4:సుంకాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీసుకున్న నిర్ణయం ఇప్పుడు న్యాయపరమైన చిక్కుల్లో పడింది. భారత్‌తో సహా 60 భాగస్వామ్య దేశాలపై ట్రంప్ విధించిన కొత్త పన్నులను సవాలు చేస్తూ.. అమెరికాలోని 25 డెమొక్రటిక్ పార్టీ నేతృత్వంలోని రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ ప్రభుత్వం తమ చట్టబద్ధమైన పరిమితులను దాటి వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ దావా వేశాయి. న్యూయార్క్‌లోని 'యుఎస్ కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్'లో 25 రాష్ట్రాల కూటమి ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. వెట్టి చాకిరీ ద్వారా తయారుచేసిన వస్తువుల దిగుమతులపై సరైన నిషేధం అమలు చేయడం లేదనే ఆరోపణలతో గత నెలలో ట్రంప్ ప్రభుత్వం సుంకాలను విధించింది. భారత్ సహా దాదాపు 60 భాగస్వామ్య దేశాల నుంచి వచ్చే దిగుమతులపై 10 శాతం నుంచి 12.5 శాతం వరకు కొత్త సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సుంకాల వల్ల వినియోగదారులు, వ్యాపారాలపై భారం పడుతుందన్న 25 రాష్ట్రాలు ఇప్పుడు కోర్టును ఆశ్రయించాయి. ఇంతకుముందు కూడా ట్రంప్ విధించిన అనేక సుంకాల నిర్ణయాలు అమెరికా కోర్టులలో చట్టపరమైన చిక్కులను ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ కొత్త టారిఫ్‌లపై నమోదైన కేసు ట్రంప్ వాణిజ్య విధానాలకు మరో పెద్ద పరీక్షగా మారనుంది.ప్రారంభంలో భారత్‌పై 12.5 శాతం టారిఫ్ విధించాలని ప్రతిపాదించినప్పటికీ.. వెట్టి చాకిరీ నిరోధక చట్టాల అమలును భారత్ వేగవంతం చేయడంతో ఈ పన్నును 10 శాతానికి తగ్గించారు. చమురు, సహజ వాయువు, ఎరువుల దిగుమతులకు, అలాగే యూఎస్-మెక్సికో-కెనడా వాణిజ్య ఒప్పందం పరిధిలోకి వచ్చే వస్తువులకు ఈ పన్నుల నుంచి మినహాయింపు ఇచ్చారు

# సౌర విద్యుత్ కనెక్షన్లకు ప్రాధాన్యం

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



అమరావతి,ఆగస్ట్4:
సౌర విద్యుత్ ద్వారా లక్షలాది కనెక్షన్ల లక్ష్యంతో ముందు కు వెళ్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. రైతులకు పెద్ద ఎత్తున వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నామని చెప్పారు. భారీగా రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులకు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. విద్యుత్ రంగంపై ప్రభుత్వం ఇప్పటికే శ్వేతపత్రం విడుదల చేసిందని మంత్రి అన్నారు. పవర్ సెక్టార్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో పూర్తి వివరాలు ప్రజలకు తెలియజేశామన్నారు. వైసీపీ హయాంలో విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం చేశారని విమర్శించారు. అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు వల్ల నష్టాలు జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టామని తెలిపారు. గత ఏడాది కొంతమేర విద్యుత్ ఛార్జీలు తగ్గించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటు కొనసాగుతోందని వెల్లడించారు. ట్రాన్స్‌మిషన్ లైన్ల విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజల నుంచి వినతులు వచ్చాయని.. రెవెన్యూ, భూ, విద్యుత్, పెన్షన్ సమస్యలపై వినతులను స్వీకరించామన్నారు. జిల్లా కలెక్టర్లు, అధికారులు, ఎస్పీలతో సమన్వయం చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

# అనుమతి లేని భారీ షెడ్ నిర్మాణం.

- తీసుకున్న అనుమతికి నిర్మించే నిర్మాణానికి పొంతన లేదు.
- జి ప్లస్ 2 భవన నిర్మాణం అనుమతి తీసుకొని అనుమతిలేని భారీ షెడ్ నిర్మాణం.. చోద్యం చూస్తున్న జిహెచ్ఎంసి అధికారులు.



అభ్యుదయం.చందానగర్.ఆగస్ట్ 4. మియాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్ 48 పరిధిలోని చందానగర్, పైప్ లైన్ రోడ్డు కి ఆనుకొని అనుమతి లేని భారీ షెడ్ నిర్మాణం జరుగుతుంది. నిర్మాణం మొదలైనప్పుడు దీనిపై ఫిర్యాదులు అందడంతో జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ సిబ్బంది నిర్మాణ పనులు నిలిపివేశారు. అయితే సెలవు దినాన్ని ఆసరాగా చేసుకుని సదరు వ్యక్తులు నిర్మాణాన్ని రాత్రికి రాత్రే భారీ స్థాయిలో దాదాపు 70% పని పూర్తి చేసేశారు. ఇంత జరుగుతున్నా, టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు స్థానికులు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు మాత్రం ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది సదరు నిర్మాణదారులతో కుదుర్చుకున్న ఒప్పందం కారణంగానే ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. తక్షణమే జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు స్పందించి అనుమతి లేని నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## బాలికల రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో మహిళా సిబ్బందినే నియమించాలి

### కొడకండ్ల టీఆర్ఈఐఎస్‌లో మేల్ గెస్ట్ ఫ్యాకల్టీ తొలగించాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ డిమాండ్







హైదరాబాద్/జనగామ, ఆగస్టు 4 (నారద): జనగామ జిల్లా కొడకండ్ల మండలంలోని టెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (ట=జు×జా) ఆధ్వర్యంలో నడుస్తున్న బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో విధులు నిర్వహిస్తున్న మేల్ గెస్ట్ ఫ్యాకల్టీని వెంటనే తొలగించి, వారి స్థానంలో మహిళా గెస్ట్ ఫ్యాకల్టీని నియమించాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

ఆయన మాట్లాడుతూ, 2022 నుంచి పాఠశాలలో మేల్ ప్రిన్సిపల్‌తో పాటు మేల్ గెస్ట్ ఫ్యాకల్టీ విధులు నిర్వహిస్తున్నారని, ఇది 2016లో జారీ చేసిన జీవో నెం. 1274 (వినతిపత్రంలో పేర్కొన్న ప్రకారం) నిబంధనలకు విరుద్ధమని ఆరోపించారు.

బాలికల రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థినుల భద్రత, ఆరోగ్యం, సంక్షేమం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని మహిళా ప్రిన్సిపల్, మహిళా బోధనా సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థినులు తమ వ్యక్తిగత, ఆరోగ్య సంబంధిత సమస్యలను పురుష సిబ్బందికి చెప్పలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ విషయమై ప్రధాన కార్యదర్శి (విద్యాశాఖ) యోగిత రానా, ఐఏఎస్, టీఆర్ఈఐఎస్ కార్యదర్శి జి. ఉషారాణి, జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సంబంధిత విద్యాశాఖ అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ స్పందన రాలేదని తెలిపారు.
అందువల్ల రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రస్తుతం ఉన్న మేల్ గెస్ట్ ఫ్యాకల్టీని తొలగించడంతో పాటు మేల్ ప్రిన్సిపల్‌ను బదిలీ చేసి, మహిళా ప్రిన్సిపల్‌తో పాటు మహిళా గెస్ట్ ఫ్యాకల్టీని నియమించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని జిలుకర రవికుమార్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## వరంగల్ అభివృద్ధిపై కేంద్రాన్ని నిలదీసిన ఎంపీ కడియం కావ్య

- రూ.15,672 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టుల వివరాలు రాబట్టిన ఎంపీ..
- ఎన్‌హెచ్-163 అసంపూర్తి సర్వీస్ రోడ్లపై ఎన్‌హెచ్ఏఐ చైర్మన్‌కు వినతి --
- పనులు వేగవంతం చేయాలని డిమాండ్







DR. KADIYAM KAVYA

Adverting to the subject & reference cited, I respectfully submit for your kind consideration that NH-163 (Hyderabad-Bhupalapatnam road) was widened to 4 lane by NHAI from Yadari-Warangal section and at present the stretch is under maintenance.

During the four-laning project, service roads were provided within the village limits at Nidigonda (from Km 92/400 to 93/000), Raghunathpally (from Km 96/400 to 97/800), Chagal (from Km 109/500 to 110/900), Ghanpur Station (from Km 112/500 to 114/700), Chinnapendyal (from Km 118/000 to 118/600), and Karunapuram (from Km 121/800 to 122/700).

However, connectivity to these six villages remains incomplete due to missing service road links in the stretches between Km 87/200 at Jangaon and Km 92/400, from Km 93/000 to Km 96/400, from Km 97/800 to Km 109/500, from Km 110/900 to Km 112/500, from Km 114/700 to Km 118/000, and from Km 118/600 to Km 121/800.

I kindly request that these missing links be constructed to ensure uninterrupted local access. This will prevent local traffic from entering the main highway, thus reducing congestion and significantly minimizing the risk of accidents. It is important to note that the required land for these service roads was already acquired during the four-laning phase.

In light of the above, I humbly request you to kindly consider this proposal and issue necessary instructions to the concerned authorities to expedite the construction of the missing service roads, which will greatly improve road safety and local connectivity in the region.

With kind regards,

Yours faithfully,
(Dr.KADIYAM KAVYA)

To
The Chairman,
National Highways authority of India,
Government of India,
New Delhi.



న్యూఢిల్లీ, ఆగస్టు 4 వరంగల్ జిల్లా అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారిశ్రామిక ప్రగతికి సంబంధించిన అంశాలను పార్లమెంట్ వేదికగా బలంగా ప్రస్తావించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లాకు మంజూరైన అభివృద్ధి ప్రాజెక్టుల పురోగతిపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడంతో పాటు, జాతీయ రహదారి--163పై అసంపూర్తిగా మిగిలిన సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఒకవైపు లోక్‌సభలో జిల్లా అభివృద్ధికి సంబంధించిన నిధులు, ప్రాజెక్టులపై స్పష్టత కోరగా, మరోవైపు ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను కేంద్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది.లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ వరంగల్ జిల్లాలో రూ.7,843 కోట్ల వ్యయంతో 447 కిలోమీటర్ల మేర మూడు రైల్వే ప్రాజెక్టులు, రూ.6,133 కోట్లతో 185 కిలోమీటర్ల మేర నాలుగు జాతీయ రహదారి ప్రాజెక్టులు ఆమోదం పొందినట్లు వెల్లడించింది. అలాగే పీఎం మిత్ర పథకం కింద 1,327 ఎకరాల్లో బ్రౌన్‌ఫీల్డ్ టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుకు రూ.1,696 కోట్లు కేటాయించినట్లు తెలిపింది. ఈ మూడు ప్రధాన రంగాల్లో కలిపి రూ.15,672 కోట్లకు పైగా అభివృద్ధి పనులు వరంగల్ జిల్లాకు లభించినట్లు కేంద్రం వెల్లడించింది.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ అభివృద్ధికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం వద్ద ఉన్న ప్రణాళికలు, నిధుల కేటాయింపులు, అమలులో ఉన్న పనులపై ప్రజలకు స్పష్టత రావాలనే ఉద్దేశంతోనే లోక్‌సభలో ప్రశ్నించినట్లు తెలిపారు. రైల్వేలు, జాతీయ రహదారులు, టెక్స్‌టైల్ పార్క్ వంటి కీలక ప్రాజెక్టులు పూర్తి అయితే వరంగల్ పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందడంతో పాటు భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. ప్రకటించిన ప్రాజెక్టులు కాగితాలకే పరిమితం కాకుండా నిర్దేశిత గడువులో పూర్తి అయ్యేలా కేంద్రంపై నిరంతరం ఒత్తిడి తీసుకువస్తానని స్పష్టం చేశారు.అనంతరం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్‌ను కలిసి యాదాద్రి--వరంగల్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-163)పై అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. నిడిగొండ, రఘునాథపల్లి, చాగల్, స్టేషన్ ఘన్‌పూర్, చిన్నపెండ్యాల, కరుణాపురం గ్రామాల పరిధిలో సర్వీస్ రోడ్ల మధ్య లింకులు లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.సర్వీస్ రోడ్లు పూర్తికాకపోవడంతో స్థానిక వాహనాలు ప్రధాన జాతీయ రహదారిపైకి రావాల్సి వస్తోందని, దీనివల్ల ట్రాఫిక్ రద్దీ పెరగడంతో పాటు ప్రమాదాలు కూడా అధికమవుతున్నాయని పేర్కొన్నారు. నాలుగు లేన్ల విస్తరణ సమయంలోనే అవసరమైన భూసేకరణ పూర్తయినందున మిగిలిన లింకుల నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు లేవని, ప్రజల భద్రత దృష్ట్యా పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని కోరారు.దీనిపై ఎన్‌హెచ్ఏఐ చైర్మన్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి మిగిలిన పనులను వేగవంతం చేసేందుకు ప్రతి అభివృద్ధి అంశంపై పార్లమెంట్‌లోనూ, కేంద్ర ప్రభుత్వ స్థాయిలోనూ నిరంతరం పోరాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిధులు, ప్రాజెక్టులు సాధించేందుకు తన కృషి కొనసాగుతుందని డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.

## ఆఫీసర్ క్లబ్ సెక్రటరీ, ఈసీ సభ్యులకు ఓబీసీ కమిటీ ఘన సన్మానం



హనుమకొండ, ఆగస్టు 4 హనుమకొండ రాంనగర్‌లోని ఓబీసీ కార్యాలయంలో ఆఫీసర్ క్లబ్ సెక్రటరీ పొక్కుల ప్రవీణ్‌తో పాటు ఈసీ సభ్యులు గట్టు రాజు, పల్లం రవి, మంచికుంట్ల ప్రవీణ్‌లకు ఓబీసీ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు.
మాజీ కుడా చైర్మన్, ఓబీసీ కమిటీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆఫీసర్ క్లబ్ సెక్రటరీ, ఈసీ సభ్యులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, సమాజ సేవతో పాటు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వారిని గౌరవించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, భూపాలపల్లి జేఏసీ అధ్యక్షుడు సూరం రవీందర్, తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర సలహాదారు వేణుమాధవ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్, గౌడ యువజన సంఘం అధ్యక్షుడు ఎరుకొండ పవన్, బీసీ అడ్వకేట్స్ సంఘం నాయకులు బండా వివేకానంద్, బీసీ మహిళా నేతలు పద్మజ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ ఓబీసీ మోర్చా కన్వీనర్‌గా రంగా శ్రీనివాస్ గౌడ్ నియామకం





మేడ్చల్, ఆగస్టు 4 (నారద): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఓబీసీ మోర్చా కన్వీనర్‌గా రంగా శ్రీనివాస్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జేకే శేఖర్ యాదవ్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు.అనంతరం మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ రంగా శ్రీనివాస్ గౌడ్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా రంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి, బీజేపీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అంకితభావంతో పనిచేస్తానని, పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ నియామకంపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు రంగా శ్రీనివాస్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు

## వైభవంగా గౌండ్ల కులస్థుల బోనాలు

### ఉత్సవాల్లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి, ఆగస్టు 4 సంగారెడ్డి జిల్లా సదాశివపేట, సంగారెడ్డి పట్టణాల్లో గౌండ్ల కులస్థుల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ముందుగా సదాశివపేట పట్టణంలోని దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించిన నిర్మలా జగ్గారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, అనంతరం గౌండ్ల కులస్థులు నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంప్రదాయ పండుగలు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సిడిసి చైర్మన్ రామ్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు, కౌన్సిలర్ నాగరాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం సంగారెడ్డి పట్టణంలో జరిగిన గౌండ్ల కులస్థుల బోనాల ఉత్సవాలకు నిర్మలా జగ్గారెడ్డి హాజరయ్యారు. పట్టణంలో నిర్వహించిన బోనాల ఊరేగింపు భక్తిశ్రద్ధల మధ్య సాగింది. పోతరాజుల విన్యాసాలు, గొర్రె పొట్టేళ్లతో అలంకరించిన ఫలహార బండి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి..ఈ కార్యక్రమంలో గౌండ్ల సంఘం నాయకులు నరేందర్ చక్రవర్తి గౌడ్, సురేందర్ గౌడ్, నక్క నాగరాజు గౌడ్, ఆర్. సుధాకర్ గౌడ్, దుర్గా గౌడ్, భరత్ గౌడ్, ఫణి, కిరణ్, శ్రీకాంత్‌తో పాటు మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోహ్లీ లాంటి ప్లేయర్ మళ్లీ దొరకడు

## కోహ్లీపై రవిశాస్త్రి ప్రశంసల వర్షంకోహ్లీ లాంటి ప్లేయర్ మళ్లీ దొరకడు



భారత క్రికెట్ దిగ్గజం క్రికెటర్‌పై మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి ప్రశంసల వర్షం కురిపించారు. అలాంటి ఆటగాడు భారత క్రికెట్‌కు మళ్లీ దొరకడం చాలా కష్టమని, అతను జట్టుకు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అతను భారత జట్టుకు ఇన్ని సంవత్సరాలు ఆడటం దేశ క్రికెట్‌కు దక్కిన అదృష్టమని ఆయన పేర్కొన్నారు. ఇంతకీ ఆ ప్లేయర్ ఎవరు అని అనుకుంటున్నారా? ఇంకెవరు కింగ్ విరాట్ కోహ్లీ.రవిశాస్త్రి మాట్లాడుతూ.. “ఇన్ని సంవత్సరాలుగా విరాట్ కోహ్లీ భారత క్రికెట్‌కు లభించడం అదృష్టమని, అతని లేకపోవడం అతని గొప్పతనాన్ని మరింతగా చాటిచెబుతుందని తాను నమ్ముతున్నానని, అతనిలాంటి ఆటగాడు భారత క్రికెట్‌కు మరెన్నడూ దొరకదని రవిశాస్త్రి అన్నారు.” అని అన్నారు. అలాగే ఒక వ్యక్తి విలువ అతను ఉన్నప్పుడు కంటే, అతను లేకపోయిన తర్వాతే ఎక్కువగా అర్థమవుతుందని వ్యాఖ్యానించారు. కోహ్లీ కూడా అలాంటి ఆటగాడేనని, అతను జట్టులో లేకపోవడం ద్వారా అతని గొప్పతనం ఎంతటిదో అభిమానులు, క్రికెట్ ప్రపంచం మరింతగా గుర్తిస్తాయని చెప్పారు.టెస్టు, వన్డే, టీ20 ఫార్మాట్లలో కోహ్లీ సాధించిన పరుగులు, ఎన్నో చారిత్రాత్మక విజయాల్లో పోషించిన పాత్ర, భారత జట్టును ప్రపంచ క్రికెట్‌లో అగ్రశ్రేణి జట్టుగా నిలబెట్టడంలో అతని కృషి ఎప్పటికీ గుర్తుండిపోతాయని రవిశాస్త్రి కొనియాడారు. కోహ్లీ కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడు రవిశాస్త్రి భారత జట్టు హెడ్ కోచ్‌గా పనిచేశారు. ఈ ఇద్దరి కలయికలో భారత్ విదేశాల్లో చారిత్రాత్మక టెస్టు విజయాలు నమోదు చేయడంతో పాటు, ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్ గెలిచి చరిత్ర సృష్టించింది. అందుకే కోహ్లీ సామర్థ్యం, నాయకత్వం గురించి రవిశాస్త్రి చేసిన వ్యాఖ్యలకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. రవిశాస్త్రి చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ఐదేళ్ల ప్రయాణం చిరస్మరణీయం..

## టీమిండియా ఫీల్డింగ్ కోచ్ దిలీప్ భావోద్వేగం!



టీమిండియా ఫీల్డింగ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకున్న టీ దిలీప్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా తన ప్రయాణం ముగిసిందని, ఈ ఐదేళ్లు తన జీవితంలో మధుర జ్ఞాపకంగా మిగిలిపోతాయని పేర్కొన్నాడు.హైదరాబాద్‌కు చెందిన టీ దిలీప్ 2021లో టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. తన హయాంలో జట్టులో అద్భుతమైన మార్పు తీసుకొచ్చాడు. ముఖ్యంగా డ్రెస్సింగ్ రూమ్‌లో బెస్ట్ ఫీల్డర్ అవార్డ్‌ను ప్రవేశపెట్టి ఆటగాళ్లలో పోటీతత్వాన్ని పెంచాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 తర్వాత టీమిండియా ఫీల్డింగ్ ప్రమాణాలు పడిపోయాయి.ముఖ్యంగా ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనల్లో భారత జట్టు ఘోర పరాజయాలను చవిచూడటంతో టీ దిలీప్ కాంట్రాక్ట్‌ను బీసీసీఐ పొడిగించలేదు. దాంతో అతని స్థానంలో శుభదీప్ ఘోష్ నూతన ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే దిలీప్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సుదీర్ఘ పోస్ట్‌ను పంచుకున్నాడు. తనకు సహకరించిన కెప్టెన్లు, కోచ్‌లు, ఆటగాళ్లతో పాటు బీసీసీఐ కృతజ్ఞతలు తెలిపాడు.’ఈ ఐదేళ్ల ప్రయాణం గురించి చెప్పడానికి మాటలు సరిపోవు. టీమిండియా సపోర్ట్ స్టాఫ్‌లో చేరే ముందే.. నా సర్వస్వం ఇవ్వాలని భావించాను. తొలి రోజు నుంచి అదే లక్ష్యంతో పనిచేశాను. ఫీల్డింగ్ కోచ్‌గా జట్టుతో ప్రయాణం చేయడం పట్ల నేను కృతజ్ఞుడినై ఉంటాను. ఫీల్డింగ్ మెడల్ అనేది మా మనసులో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఈ మెడల్ ప్రదానం ద్వారా డ్రెస్సింగ్ రూమ్‌లో ఒక ఆహ్లాదకర వాతావరణం సృష్టించాం. ఫీల్డింగ్ కోచ్‌గా ఈ జ్ఞాపకాలు నా మదిలో ఎప్పటికి నిలిచిపోతాయి. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024, 2026, ఛాంపియన్స్ ట్రోఫీ 2025, ఆసియా కప్ 2023, 2025 ట్రోఫీలు గెలిచిన భారత జట్టులో నేను భాగమే. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023, వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ చేరిన జట్టులో కూడా ఉన్నాను. ఈ ప్రయాణం నాకెన్నో చిరస్మరణీయమైన జ్ఞపకాలను ఇచ్చింది. నాకు ఈ అవకాశం ఇచ్చిన బీసీసీఐకి ప్రత్యేక ధన్యవాదాలు.నాపై నమ్మకం ఉంచి కొనసాగించిన రాహుల్ ద్రవిడ్, గౌతమ్ గంభీర్‌కు కృతజ్ఞతలు. ఈ ఇద్దరితో కలిసి పనిచేయడం గొప్ప అనుభవం. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యా, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్.. కెప్టెన్లుగా ఉన్న సమయంలో భారత క్రికెట్‌కు నా వంతు సేవ చేయడాన్ని గొప్పగా భావిస్తున్నా. ఈ ప్రయాణంలో నాతో ఉన్న ప్రతీ ఆటగాడు, కోచ్, సహాయక సిబ్బందిలోని ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు. ఇప్పుడిక ఈ అధ్యాయం ముగిసిపోయింది. నా ప్రయాణం మాత్రం కొనసాగుతోంది.’అని టీ దిలీప్ ఏమోషనల్‌గా రాసుకొచ్చాడు.

# కేఎల్ రాహుల్‌ను అలా ఉండటం చూడటం అదే మొదటిసారి : వసీం జాఫర్



టీమిండియా క్రికెటర్ కేఎల్ రాహుల్ రాహుల్ సాధారణంగా చాలా ప్రశాంతంగా, నిశ్శబ్దంగా ఉంటాడని.. కానీ ఐపీఎల్‌లో(ఖ్రూా) పంజాబ్ జట్టు ప్రదర్శన కారణంగా అతను తీవ్ర నిరాశకు గురయ్యాడని భారత మాజీ క్రికెటర్, పంజాబ్ కింగ్స్ (ృదీఖూ) మాజీ బ్యాటింగ్ కోచ్ వసీం జాఫర్(ఓుఅఎ జీుటటవతీ) తెలిపారు. అలాగే తన కెరీర్‌లో ఒకే ఒక్కసారి కోపంగా ఉండటం చూశానని దూరదర్శన్‌లోని ‘ది గ్రేట్ ఇండియన్ క్రికెట్ షో’లో మాట్లాడుతూ, ఆ ఫ్రాంచైజీతో తన కోచింగ్ అనుభవాలకు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను జాఫర్ జాపర్ వెల్లడించారు.కేఎల్ రాహుల్ 2018 నుండి 2021 వరకు పంజాబ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. బ్యాటింగ్‌లో రాణించినప్పటికి జట్టును విజయపథంలో నడిపించడంలో విఫలమయ్యాడు. అదే సమయంలో వసీం జాఫర్ ఆ జట్టుకు ప్రధాన కోచ్‌గా పనిచేశారు. ఈ క్రమంలో జాఫర్ నాటి అనుభవాలను గుర్తు చేసుకున్నారు. పంజాబ్ చాలా సార్లు గెలిచే స్థితిలో ఉండి కూడా మ్యాచ్‌లు స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యామన్నారు.రాహుల్ సహజంగానే చాలా ప్రశాంతంగా ఉండే వ్యక్తి మితభాషి. ఎక్కువగా తన సన్నిహిత స్నేహితుల మధ్యే గుడపుతారు. బయట ఎక్కువగా కనిపించరు. మైదానంలో లేదా బయట ఆయన సహనం కోల్పోవడం చాలా అరుదైన విషయమన్నారు. అయితే సులభంగా గెలవాల్సిన ఒక మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత రాహుల్ నిజంగా కోపంగా ఉండటం నేను మొదటిసారి చూశాను.

# రహానేపై సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు



టీమిండియా మాజీ క్రికెటర్ అజింక్యా రహానేపై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత క్రికెట్‌లో అజింక్యా రహానే అజాత శత్రువని కొనియాడాడు. రహానే సగర్వంగా ఆట నుంచి నిష్క్రమించాడని కొనియాడాడు. అయినా రహానేకు భారత క్రికెట్‌లో అన్యాయమే జరిగిందని, రావాల్సిన గుర్తింపు రాలేదని పేర్కొన్నాడు. ఇటీవల అజింక్యా రహానే అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. తన నిర్ణయాన్ని వెల్లడిస్తూ రహానే భావోద్వేగానికి గురయ్యాడు. రహానే రిటైర్మెంట్‌పై తాజాగా స్పందించిన గవాస్కర్.. రాహుల్ ద్రవిడ్ తరహాలోనే అతని సారథ్యానికి తగిన గుర్తింపు రాలేదని అభిప్రాయపడ్డాడు. ‘కెప్టెన్‌గా అజింక్యా రహానేకు అద్భుతమైన రికార్డ్ ఉంది. అతను 6 టెస్ట్‌లకు కెప్టెన్సీ చేస్తే.. నాలుగు విజయాలు సాధించాడు. ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. రాహుల్ ద్రవిడ్ సారథ్యంలోనూ భారత్ అద్భతమైన విజయాలు సాధించింది. కానీ అతనికి దక్కాల్సిన గుర్తింపు రాలేదు. అలాగే రహానే నాయకత్వానికి కూడా గుర్తింపు లభించలేదు. అయితే భారత క్రికెట్‌లో ఇది సర్వసాధారణం. జట్టు గెలిచినప్పుడు వ్యక్తిగత ప్రదర్శనలను కొనియాడటం.. ఓడినప్పుడు మాత్రం కెప్టెన్, కోచ్‌లను నిందించడం సాధారణమే.2021 ఆస్ట్రేలియా పర్యటనలో తొలి టెస్ట్‌లో టీమిండియా 36 పరుగులకే ఆలౌటై ఘోర పరాజయం మూటగట్టుకుంది. ఆ తర్వాత కోచ్ రవిశాస్త్రితో కలిసి రహానే జట్టును మెరుగైన స్థితికి చేర్చాడు. ఆస్ట్రేలియాకు కంచుకోట లాంటి బ్రిస్బేన్ గబ్బా మైదానంలో భారత్‌కు చిరస్మరణీయమైన విజయాన్ని అందిచి సిరీస్ అందించాడు. వాస్తవానికి గబ్బా టెస్ట్‌కు స్టార్ ఆటగాళ్లంతా గాయాలు, వ్యక్తిగత కారణాలతో అందుబాటులో లేకుండా పోయారు. అయినా కుర్రాళ్లతో రహానే జట్టును అద్భుతంగా నడిపించి గొప్ప విజయాన్ని అందించాడు. రహానే నిస్వార్థమైన ఆటతీరుకు అభిమానుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. అతను సగర్వంగా ఆట నుంచి వైదొలిగాడు. ఆటలో ఒక్క శత్రువు కూడా లేని క్రికెటర్లు నాకు తెలిసి అరడజను కంటే తక్కువమందే ఉంటారు. వారిలో రహానే ఒకడు’అని గవాస్కర్ పేర్కొన్నాడు.

# అత్యంత ఖరీదైన ప్లేయర్‌గా బెన్ స్టోక్స్



న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్ ఓటమి అనంతరం ఇంటర్నేషనల్ క్రికెట్?కు వీడ్కోలు పలికిన ఇంగ్లాండ్ మాజీ టెస్టు కెప్టెన్, స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టబోతున్నారు. జూన్ 2026లో ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి తప్పుకున్న 35 ఏళ్ల ఈ లెజెండ్ ప్లేయర్, క్రికెట్‌కు పూర్తిగా దూరం కావడం లేదని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే వివిధ లీగ్‌లు, ఫ్రాంచైజీ టోర్నమెంట్లలో కొనసాగాలని నిశ్చయించుకున్నారు. రిటైర్మెంట్ ప్రకటించగానే నేరుగా కోచింగ్ లేదా కామెంట్రీ వైపు వెళ్లకుండా, యాక్టివ్ ప్లేయర్‌గానే మైదానంలో అడుగుపెట్టాలని ఆయన నిర్ణయించుకోవడం అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ టీ20 లీగ్ బిగ్ బాష్ లీగ్లో ఆడేందుకు బెన్ స్టోక్స్ విపరీతమైన ఆసక్తి చూపిస్తున్నారు. కోడ్ స్పోర్ట్స్ నివేదిక ప్రకారం.. అనేక బీబీఎల్ ఫ్రాంచైజీలు ఈ స్టార్ ఆల్‌రౌండర్‌ను తమ జట్టులోకి తీసుకునేందుకు తీవ్రంగా పోటీపడుతున్నాయి. ఇందులో 2026/27 సీజన్ కోసం బెన్ స్టోక్స్‌ను సైన్ చేసే రేసులో సిడ్నీ సిక్సర్స్ అందరికంటే ముందుంది. ఇంగ్లాండ్ మాజీ వైట్-బాల్ కోచ్ మాథ్యూ మోట్ ప్రస్తుతం సిడ్నీ సిక్సర్స్ జట్టుతో ఉండటం వారికొక పెద్ద అడ్వాంటేజ్‌గా మారింది. వీరిద్దరి కాంబినేషన్‌లోనే ఇంగ్లాండ్ జట్టు ఆస్ట్రేలియాలో 2022 టి20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ఆనాడు మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్లో స్టోక్స్ నాటౌట్‌గా 52 రన్స్ చేసి మ్యాచ్ విన్నర్‌గా నిలిచారు. బెన్ స్టోక్స్‌కు బిగ్ బాష్ లీగ్ కొత్తేమీ కాదు. ఆయన గతంలో 2014/15 సీజన్‌లో మెల్‌బోర్న్ రెనెగేడ్స్ తరఫున ఆడి తన సత్తా చాటారు.

అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సిడ్నీ సిక్సర్స్‌తో పాటు హోబార్ట్ హరికేన్స్ కూడా స్టోక్స్‌ను దక్కించుకోవాలని ఆరాటపడుతోంది. క్రికెట్ టాస్మానియా మేనేజ్‌మెంట్ ఇప్పటికే ఈ ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్‌ను తమ జట్టు వైపు తిప్పుకోవడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది. ప్రస్తుతం స్టోక్స్ తన హోమ్ కౌంటీ అయిన డర్హామ్ జట్టు తరఫున కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో రాణిస్తున్నారు. ఈ భారీ డీల్ విలువ దాదాపు 600,000
ఆస్ట్రేలియన్ డాలర్లు ఉండవచ్చని సమాచారం. రాబోయే బీబీఎల్ సీజన్లలో కనీసం కొన్ని మ్యాచ్‌లకైనా స్టోక్స్ ఆడేలా ఒప్పందం కుదుర్చుకోవాలని క్రికెట్ ఆస్ట్రేలియా భావిస్తోంది. ఈ డీల్ గనుక పూర్తయితే, బిగ్ బాష్ లీగ్ చరిత్రలోనే అత్యంత భారీ ధర పొందిన విదేశీ క్రికెటర్‌గా బెన్ స్టోక్స్ ఆల్-టైమ్ రికార్డు సృష్టిస్తారు.

## సంపాదకీయం

# బిజెపి ఆత్మపరిశీలనకు ఇదే సమయం !

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మేల్కోవాల్సిన సమయం వచ్చింది. ఇక్కడ బిజెపి అంటే మోడీ, అమిత్ షా మాత్రమే అని చెప్పుకోవాలి. ఎందుకంటే అధికారంలోనూ, పార్టీలోనూ ఈ ఇద్దరిదే పెత్తనం కనుక వీరిద్దరు మేల్కొంటే బిజెపి మేల్కొన్నట్లుగానే చూడాలి. ఎందుకంటే బిజెపి పాలనలో ప్రజల పట్ల మెల్లగా వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. వీటిని ఆ ఇద్దరు ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ఉప ఎన్నికలు జరిగిన మూడు రాష్ట్రాల్లో బిజెపి కేవలం గుజరాత్‌లో ఒక్కసీటు మాత్రమే గెల్చుకోలిగింది. బీహార్, మధ్యప్రదేశ్‌లలో అధికారంలో ఉన్నా, అక్కడ గెలవలేదు. సాధారణంగా అధికారంలో ఉన్నచోట ఉప ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులే గెలుస్తారు. కానీ అనూహ్యంగా బిజెపి పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకత కనబర్చారు. మొన్నటికి మొన్న నీట్ పేపర్ లీక్‌పై విద్యార్థులు గళమెత్తారు. విద్యార్థుల పార్లమెంటు ముట్టడి గర్జనకు విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే చేయక తప్పని పరిస్థితి వచ్చింది. ఇది తమ ఎత్తుగడే అని బిజెపి నేతలు సమర్థించుకున్నా అంతిమంగా విజయం విద్యార్థుల వైపే ఉంది. తాము ఎన్నుకున్న ప్రభుత్వాలే తమ భవిష్యత్తును నట్టేట ముంచుతుంటే ఓపిక, సహనం నశించి తీవ్రమైన ఆవేదన, ఆవేశం, ఆక్రోశంతో యువత రగిలి చేసిన పోరాటంగా దీనిని చూడాలి. ప్రారంభంలో విద్యార్థుల పోరాటాన్ని బేఖాతరు చేసిన ప్రధాన మీడియా చానెళ్లు కూడా తదనంతరం తప్పనిసరి పరిస్థితుల్లో మేల్కొన్నాయి. వారి పోరాటాన్ని గుర్తించక తప్పలేదు. ఈ పోరాటం వెనక ఎవరు ఉన్నారన్నది తెలుసుకుంటూనే, విద్యార్థుల్లో ముఖ్యంగా యువతలో నిద్రాణంగా ఉన్న ఆక్రోశాన్ని కూడా గుర్తించాలి. అందుకే బిజెపి నేతలు విదేశీ హస్తం ఉంటే గుర్తించి చర్యలు తీసుకోవడం ఒక ఎత్తయితే..యువతలో నివురుగప్పిన నిప్పులా ఉన్న ఆందోళనలను కూడా గుర్తించాలి. విద్యార్థులు చేసిన ఏ ఉద్యమం కూడా విఫలమైనట్టు ప్రపంచ చరిత్రలో లేదు. అది వివిధ దేశాల స్వాతంత్య్ర ఉద్యమాల నుంచి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంతో పాటు ఇప్పుడు కాక్రోచ్‌ల ఉద్యమం వరకు రుజువైంది. విద్యార్థులు, యువతతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలూ, పార్టీలూ మనుగడ సాగించలేవు. ఎంతటి బలమైన నియంతృత్వ ప్రభుత్వమైనా విద్యార్థుల పోరాటానికి తారుమారైన చరిత్ర ఉంది. విద్యార్థులే కదా అని అలుసుగా తీసుకుంటే అధికారం గల్లంతవుతుంది. బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, ఇతర ఆఫ్రికా దేశాల్లో జరిగిన అనేక ప్రజా ఉద్యమాలను చూసిన తరవాత మనం కూడా జాగ్రత్త పడాలి. అలాంటి పరిస్థితి ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో భవిష్యత్తులో రాకుండా ఉండాలంటే సమస్యలను పక్షపాత ధోరణితో సాగదీయకుండా పాలకులు, ప్రభుత్వాలు పరిష్కరించాలి. అధికారం శాశ్వతం అనుకుంటే... వారి రాజకీయ మనుగడకు ప్రమాదం వాటిల్లుతుంది. భవిష్యత్తులో ఇంతకంటే తీవ్ర స్థాయిలో విద్య, ఉద్యోగ, రాజకీయంగా అణచివేయబడ్డ అనేక సామాజిక వర్గాల నుంచి ప్రతిఘటనలు ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తించాలి. ఇకపోతే ఇదొక్కటే అనుకుంటే పొరపాటు. ఎన్నికల్లో కూడా ప్రజలు మెల్లగా మోడీ పాలనపై వ్యతిరేకత వ్యక్త పరుస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని 242 సీట్లకు పరిమితం చేశారు. ఇదే మొదటి హెచ్చరిక. ఇక ఇప్పుడు తాజా ఉప ఎన్నికల ఫలితాలు మరో హెచ్చరికగా చూడాలి. చాపకింద నీరులా ప్రజల్లో నివురుగప్పిన అసంతృప్తిని గుర్తించాలి. పాలనలో మూస పద్దతి నుంచి బయటపడాలి. ధరల పెరుగుదల, నిరుద్యోగం, పన్నులు వంటివి ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఆస్పత్రులు, విద్యారంగం మరీ దిగజారి పోతున్నాయి. సమాజంలో ప్రతి ఒక్క రంగం జనాలను జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నాయి. వీటిని తక్షణం సమీక్షించుకోక పోతే ఇది పెను ఉప్పెనలా విరుచుకు పడడం ఖాయం. ఎందుకంటే ఉప ఎన్నికలు, విద్యార్థుల ఆందోళనలను బిజెపి నేతలు సీరియస్‌గా తీసుకుని సమీక్షించుకోవాల్సిన అత్యవసర పరిస్థితి ఇది. బిహార్‌లోని బాంకీపూర్ శాసనసభ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో జన్ సురాజ్ పార్టీ అధినేత, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ విజయం రాష్ట్ర, దేశ రాజకీయాల్లో విస్తృత చర్చకు దారితీసింది. ఉప ఎన్నికలో ఆయన నీరజ్‌కుమార్ సిన్హా అనే బీజేపీ అభ్యర్థిపై విజయం సాధించి ఉండవచ్చు. కానీ, నిజానికి ఆయన ఓడించింది బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్‌నే అని గుర్తించాలి. ఒక్క నితిన్‌నే కాదు మోడీ, అమిత్ షాలను అని కూడా గుర్తించాలి. పదిహేనేళ్ళ క్రితం వరకూ పాట్నా వెస్ట్‌గా ఉన్న ఈ అర్బన్ అసెంబ్లీ స్థానాన్ని వరుసగా ఐదుసార్లు ఘనంగా నెగ్గుకొచ్చిన నితిన్ నబీన్ రాజ్యసభకు తరలడంతో ఈ ఉపఎన్నిక అనివార్యం అయ్యింది. దీనికితోడు, బీజేపీ అధ్యక్షుడి కంటే ముందు ఆయన తండ్రి కిశోర్ ప్రసాద్‌సిన్హా సైతం ఏకబిగిన పలుమార్లు గెలుచుకున్నస్థానం కావడంతో ఈ శాసనసభ ఉపఎన్నిక ఫలితం యావత్ దేశాన్ని ఆకర్షించింది. బిహార్‌లో సామ్రాట్ చౌదరి నేతృత్వంలోని తొలి బీజేపీ ప్రభుత్వానికి ఎదురైన తొలి ఎన్నికల పరీక్ష ఇది. కాయస్థ, భూమిహార్, రాజ్‌పుట్ ఇత్యాది అగ్రకులాల సంఖ్యాబలం గణనీయంగా ఉన్న ఈ స్థానం చేజారిపోవడం కచ్చితంగా ఆ పార్టీ పెద్దలకు ఆందోళన కలిగించే అంశం. గత ఏడాది ఎన్నికల్లో ఆర్జేడీ అభ్యర్థిపై నితిన్ నబీన్ యాభైవేల మెజారిటీతో గెలిచారన్నది దృష్టిలో ఉంచుకుంటే ఇప్పటి పరాజయం తీవ్రత అర్థమవుతుంది. నీట్ పరీక్షలో అవకతవకలు, పిల్లల ఆత్మహత్యలు, ఉధృతంగా సాగిన జెన్‌జీ ఉద్యమం, ఉద్యోగ ఉపాధి అవకాశాల లేమి వంటివి ఈ ఫలితాలను ప్రభావితం చేశాయని చెప్పకతప్పదు. బీజేపీకి గుణపాఠం నేర్పాలన్న లక్ష్యంతో యువతతో పాటు, వారి మనోభావాలకు అనుగుణంగా మధ్యవయసువారు, వృద్ధులు కూడా ఓట్లేశారని, అన్ని కులాలవారు, రంగాలవారు ఏకరీతిన నడిచారని విశ్లేషణలు చెబుతున్నాయి. దేశంలో ప్రతిపక్షపార్టీలు బలహీనంగా ఉండవచ్చు, కానీ, ప్రతిపక్ష స్థానం మాత్రం బలంగానే ఉంది అంటూ పీకే చేసిన వ్యాఖ్యను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. అలాగే ఆత్మపరిశీలన చేసుకోవడానికి వచ్చిన అవకాశంగా బిజెపిలోని మిత్రద్వయం గుర్తించాల్సిన సమయమిది.

# చర్చలకు రాకుండా మోసపూరిత వ్యవహారం

## ఇరాన్‌కు మరోమారు ట్రంప్ అల్టిమేటం
## ఇరాన్‌ను లొంగదీసుకునే ప్రత్యామ్నాయాలపై గురి

వాషింగ్టన్,ఆగస్ట్4: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ నాయకత్వానికి అల్టిమేటం ఇచ్చారు. అమెరికాతో ఒప్పందం చేసుకోవాలని.. అలాకాకపోతే పూర్తిగా లొంగిపోవాలని తేల్చి చెప్పారు. సోమవారం తన సొంత సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ది ట్రూత్ సోషల్‌లో ఓ సుదీర్ఘ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో ఇరాన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇరాన్ మోసపూరితంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఇరాన్ చర్చల కోసం తమను ప్రాధేయపడిందని, ఇప్పుడు బహిరంగంగా చర్చలు కుదరవంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్ దీన్ని అంగీకరించినా.. అంగీకరించకపోయినా.. దశాబ్దాలుగా వాళ్లు సృష్టించిన ఓ సమస్యకు పరిష్కారం గురించి మేము మాట్లాడుతున్నాం. హోర్ముజ్‌పై తమ నియంత్రణ కొనసాగుతుందని ఇరాన్ నాయకత్వం ఎప్పటిలాగే వ్యర్థమైన మాటలు చెబుతోంది. కానీ, హోర్ముజ్ జలసంధి ఇప్పటికే అమెరికా నియంత్రణలో ఉంది. హోర్ముజ్ 'ది యునైటెడ్ స్టేట్స్ వాల్ ఆఫ్ స్టీల్' కంట్రోల్‌లో ఉంది. జలసంధిలో ప్రయాణం పూర్తిగా అమెరికా ఇష్టాయిష్టాలపైనే ఆధారపడి ఉంటుంది. ఇరాన్ వద్ద ఎప్పటికీ అణ్వాయుధం ఉండదు' అని స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించడం కోసం అమెరికా పెట్టిన షరతులను ఇరాన్ అంగీకరించట్లేదు. ఈ నేపథ్యంలోనే టెహ్రాన్‌ను టార్గెట్ చేసేందుకు కొత్త మార్గాలు వెతకాలని అమెరికా సెంట్రల్ కమాండ్ తమ బలగాలకు ఈ-మెయిల్ పంపినట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చి, దాని అణు కార్యక్రమాలను నిలిపివేసేలా చేయడం కోసం వినూత్న, సంప్రదాయేతర సూచనలు ఇవ్వాలని కోరినట్లు సమాచారం. దీంతో ఇప్పటి వరకు టెహ్రాన్‌పై దాడులకు వాషింగ్టన్ అమలు చేసిన వ్యూహాన్ని సెంట్రల్ కమాండ్ అధికారులు పునఃపరిశీలిస్తున్నారని సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి.
ఇరాన్‌పై భారీ స్థాయిలో దాడులు చేపడతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గతవారం హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే, సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ జోక్యంతో భీకర దాడుల నుంచి ట్రంప్ వెనక్కి తగ్గారు. కాగా.. అధ్యక్షుడి హెచ్చరికల కంటే ముందే అమెరికా సెంట్రల్ కమాండ్ తమ బలగాలకు ఈ-మెయిల్ పంపించినట్లు తెలుస్తోంది. ఇరాన్‌ను తిరిగి చర్చలకు తీసుకురావడమే లక్ష్యంగా అమెరికా కొన్ని వారాలుగా నిరంతర వైమానిక దాడులు చేస్తూనే ఉంది. అయినప్పటికీ ఒప్పందం కుదిరే సూచనలు కనిపించకపోవడంతో.. టెహ్రాన్‌ను శిక్షించడంపై అగ్రరాజ్యం ఇప్పుడు దృష్టి సారించినట్లు సమాచారం.ఒప్పందంపై తుది నిర్ణయానికి రావడానికి ఇరాన్‌కు 'చివరి అవకాశం' ఇచ్చామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు.

రెండో ప్రపంచ యుద్ధం సమయంలో చేపట్టిన దాడులకంటే తీవ్రంగా ఇరాన్‌పై విరుచుకుపడడానికి తమ దళాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. కానీ యుద్ధం ముగింపునకు దౌత్య మార్గాలు అనుసరించాలని ఇరాన్‌తో సహా సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్ చేసిన అభ్యర్థనల మేరకు సైనిక దాడిని నిలిపివేశామన్నారు. ప్రస్తుతం ఇరుదేశాల ప్రతినిధుల మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నాయన్నారు. ఈ అవకాశాన్ని వారు వినియోగించుకోకపోతే ఇక టెహ్రాన్‌ను వదిలే సమస్యే లేదన్నారు. మరోవైపు మంగళవారం తెల్లవారుజా మున కువైట్, ఇరాక్‌లోని అమెరికా స్థావరాలపై ఐఆర్‌జీసీ డ్రోన్ దాడులు చేపట్టింది.

# ప్రశాంత్ కిశోర్ విజయంతో మారనున్న సమీకరణాలు

## బిజెపి సహా అన్ని పార్టీలకు ఇక ముప్పే

పాట్నా,ఆగస్ట్4: బీహార్‌లో బిజెపి తీరును ప్రజలు వ్యతిరేకిసక్తున్నారనడానికి బాంకీపూర్ ఉప ఎన్నిక ఫలితమే నిదర్శనమని చెప్పాలి. బిజెపి కంచుకోటను వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ బద్దలు కొట్టారు. నిజానికి అక్కడ ప్రజలు బిజెపి పట్లా అదే విధేయతను ప్రకటించడం లేదని తేలింది. బాంకీపూర్‌ను నిలబెట్టుకోవడం కోసం బీజేపీ అన్ని అడ్డదారులూ తొక్కిందని, పోలీసు ఉన్నతాధికారులు దానికి ఏజెంట్లుగా పనిచేశారని, తన పార్టీ కార్యకర్తలను జైళ్ళలో కుక్కారని ప్రశాంత్ కిశోర్ పెద్ద పెద్ద ఆరోపణలు చేశారు. అయినా బిజెపి గెలవలేక పోయిందని విమర్శించారు. ఐదేళ్ళక్రితం ఎన్నికల వ్యూహకర్త పాత్రకు స్వస్తిచెప్పి, రెండేళ్ళపాటు బిహార్ అంతా కాలినడకన కలయదిరిగి, ఒక ఆదర్శవంతమైన మేనిఫెస్టోతో ఆయన రాజకీయ రంగప్రవేశం చేశాడు. తాను ఎన్నికల్లో నిలబడకుండా, ఓ ఐదు అసెంబ్లీ స్థానాలు మినహా అన్నింటిలోనూ తన పార్టీ అభ్యర్థులను నిలబెట్టాడు. ఓ మూడున్నరశాతం ఓటువాటా దక్కింది కానీ, ఒక్కరంటే ఒక్కరు కూడా గెలవలేదు. ఆ ఘోర పరాజయం నుంచి ఏడాది తిరిగేసరికి ఇప్పుడు దక్కిన విజయం ఆయనకు పెద్ద ఉపశమనం. తాను ఇప్పుడు ఓడినా పోయేదేమి లేదని, ఒకవేళ నెగ్గితే, ఏకంగా బీజేపీ అధ్యక్షుడి కుటుంబాన్ని ఢీకొని, కంచుకోటను స్వాధీనం చేసుకున్న ఘనత దక్కుతుందని పీకే అనుకొనివుంటారు. ఒక ఎమ్మెల్యే సీటు కంటే, దేశంలో కొద్దినెలలుగా చోటుచేసుకుంటున్న పరిణామాల ప్రభావం ఓటర్లమీద ఏ స్థాయిలో ఉన్నదో, బిహార్ ఓటర్లు ప్రత్యామ్నాయం గురించి చూస్తున్నదీ లేనిదీ తేల్చుకోవాలనుకొని ఉంటారు. అగ్రకులాలతో పాటు, యాదవులు, ముస్లింలు, దళితులు, ఎంబీసీ, ఈబీసీ ఓటర్లు సైతం ప్రశాంత్‌కిశోర్‌కు ఓటుచేయడం వల్లనే 20వేల మెజారిటీ సాధ్యపడిందని విశ్లేషకుల అభిప్రాయం. సర్వసాధారణంగా ఉపఎన్నికల్లో అధికారపార్టీయే విజయాలు సాధిస్తుంది. కానీ, బిహార్ పరిస్థితి వేరు. శాసనసభ ఎన్నికల పోరుకు సారథ్యం వహించి, కూటమిని గెలిపించి, అనేక నాటకీయ పరిణామాల మధ్య అనతికాలంలోనే నితీశ్‌కుమార్ తప్పుకున్నారు. అనూహ్యంగా తెరమీదకు వచ్చిన తొలి బీజేపీ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి మీద రాష్ట్ర ప్రజల తొలి తీర్పు ఇది అని పీకే పార్టీ ఆరోపిస్తోంది. బిహార్‌తో పాటు, తన ఏలుబడిలో ఉన్న మధ్యప్రదేశ్‌లోనూ మరో స్థానాన్ని కోల్పోయిన బీజేపీకి, మోదీ స్వరాష్ట్రం గుజరాత్ ఒక్కటే ఉపశమనాన్ని ఇచ్చింది. ఇదంతా ఒక్ ఎత్తయితే బీహార్‌లో ప్రశాంత్ కిశోర్ రాజకీయ ప్రస్థానానికి పునాది పడిందని చెప్పుకోవాలి. ఈ ఒక్కసీటుతో పికె ఇక దూకుడు ప్రదర్శించే అవకాశం ఉంది. బిజెపి, ఆర్జెడి, నితీశ్ పార్టీలో ఉన్న అసంతృప్తిని తనకు అనుకూలంగా మలచుకునే సత్తా పికెకు ఉంది. రానున్న రోజుల్లో అక్కడ పికె ప్రభావం పెరిగినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు.

# దివ్యాంగులకు గుడ్ న్యూస్

## వాట్సాప్ ద్వారా సదరం సర్టిఫికెట్ల డౌన్‌లోడ్

అమరావతి,ఆగస్ట్4:
ఆంధ్రప్రదేశ్‌లో దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. దివ్యాంగులకు సదరం సేవలు మరింత చేరువ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌లో భాగంగా ఈ సేవలను అందించేందుకు చంద్రబాబు సర్కార్ అడుగులు వేసింది. ఈ మేరకు రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కీలక వివరాలను వెల్లడించింది. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సదరం సర్టిఫికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పించినట్లు ఆర్టీజీఎస్ పేర్కొంది. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 9552300009కు 'హాయ్' అని మెసేజ్ పంపాలని, అనంతరం సదరం సేవలను ఎంపిక చేసుకోవాలని సూచించింది.
మనమిత్ర ద్వారా దివ్యాంగులు సదరం స్లాట్ బుక్ చేసుకోవచ్చని, అలాగే స్లాట్ లభ్యతను తెలుసుకోవచ్చని తెలిపింది. అదేవిధంగా సర్టిఫికెట్లను కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని వెల్లడించింది. ఈ సదుపాయాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ కోరింది.

# జల్‌జీవన్ పనుల్లో వేగం పెంచండి

## అధికారులకు పవన్ ఆదేశం

అమరావతి,ఆగస్ట్4:
ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో జల్ జీవన్ పనుల్లో మరింతగా వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తీర ప్రాంతాల తాగునీటికి జల్ జీవన్‌తో భద్రత కల్పించాలని వెల్లడించారు. లక్ష్యం దిశగా అమరజీవి జలధార మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల పనులు వచ్చాయని తెలిపారు. రెండు ప్రాజెక్టుల కింద రూ.270 కోట్ల విలువైన పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. ఆయా నిర్మాణాల పనులను వేగవంతం చేశామని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. 400 కిలోమీటర్లకు పైగా పైప్‌లైన్ నిర్మాణం పూర్తి చేశామని వివరించారు. నాణ్యత ప్రమాణాలను స్వయంగా తాను పరిశీలిస్తానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# కాళోజీ వర్సిటీలో కన్వీనర్ కోటా మెడికల్ సీట్లు

## వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తుకు నేడు అవకాశం

వరంగల్,ఆగస్ట్4, తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్, డెంటల్ కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో కాంపిటెంట్ అథారిటీ కోటా (కన్వీనర్ కోటా) సీట్లలో ప్రవేశాల కోసం కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. క్వాలిఫై అయిన విద్యార్థులు ఆగస్టు 5 ఉదయం 6 గంటల నుంచి ఆగస్టు 12 సాయంత్రం 6 గంటల వరకు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని యూనివర్సిటీ సూచించింది. సీట్ల మ్యాట్రిక్స్‌ను వెబ్ ఆప్షన్లకు ముందు ప్రత్యేకంగా ప్రకటిస్తామని పేర్కొంది. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకునే ముందు ప్రాస్పెక్టస్‌ను పూర్తిగా చదివి, అర్హతలు, రిజర్వేషన్లు, అవసరమైన ధ్రువపత్రాలు, నిబంధనలను పరిశీలించి మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని విశ్వవిద్యాలయం సూచించింది. పూర్తి వివరాలు, సమాచారం కోసం వెబ్‌సైట్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని కోరింది. ఆన్‌లైన్ దరఖాస్తుతో పాటు అన్ని సర్టిఫికెట్లను తప్పకుండా అప్‌లోడ్ చేయాలి. నమోదు ప్రక్రియ ఒక్కసారి మాత్రమే ఉంటుంది. ప్రతి రౌండ్ కౌన్సెలింగ్‌కు మళ్లీ సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదు. సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం తాత్కాలిక మెరిట్ జాబితా విడుదల చేస్తారు. అనంతరం వెబ్ ఆప్షన్లు, కౌన్సెలింగ్ షెడ్యూల్, సీట్ల మ్యాట్రిక్స్‌ను వెబ్‌సైట్‌లో ప్రకటిస్తారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చేటప్పుడు కళాశాలల ప్రాధాన్యత క్రమాన్ని జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలని విశ్వవిద్యాలయం సూచించింది.

# కాళేశ్వరం విలువ తెలిసి వస్తోంది: కెటిఆర్

హైదరాబాద్,ఆగస్ట్ 4: ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం ద్వారా గోదావరి జలాలు ఎదురెక్కడంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు తన ప్రాముఖ్యతను మరోసారి నిరూపిస్తోందని అన్నారు. రివర్స్ పంపింగ్ ద్వారా శ్రీరాంసాగర్ వరద కాలువను పునరుజ్జీవింపజేస్తూ.. వరద కాలువలోని రాంపూర్, రాజేశ్వరరావుపేట పంప్‌హౌస్‌ల నుంచి నీటిని ఎత్తిపోసి సుమారు 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తూ తెలంగాణ రైతుకు కాళేశ్వరం ప్రాజెక్టు భరోసాను ఇస్తుందని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ఎన్ని అబద్దాలు ప్రచారం చేసినా, ఈ నీటిని తమ పొలాల్లో చూస్తున్న తెలంగాణ రైతన్నలకు నిజాలేమిటో తెలుసని వ్యాఖ్యానించారు.ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ఆరోపణలు తిప్పికొట్టారు. ఎస్సారెస్పీకి కాళేశ్వరం జలాలు ఎదురెక్కుతున్న వీడియోను షేర్ చేశారు.

# నాలుగు రోజుల లాభాలకు బ్రేక్.. సూచీలకు నష్టాలు



వరుసగా నాలుగు సెషన్ల పాటు లాభాలను ఆర్జించిన దేశీయ సూచీలు మంగళవారం కిందకు దిగి వచ్చాయి. గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు నష్టాల బాటలో నడిచాయి.వరుసగా నాలుగు సెషన్ల పాటు లాభాలను ఆర్జించిన దేశీయ సూచీలు మంగళవారం కిందకు దిగి వచ్చాయి. గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు నష్టాల బాటలో నడిచాయి. దాదాపు అన్ని రంగాలూ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొ న్నాయి. ఆఫర్ ఫర్ సేల్ ప్రకటించడంతో ఎల్ఐసీ దాదాపు 9 శాతం నష్టపోయింది. గత సెషన్ ముగింపు (78,639)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 500 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ వెంటనే నష్టాల్లోకి జారకుంది. ఒక దశలో 400 పాయింట్లు కోల్పోయి 78,211 వద్ద ఇంట్రాడే కనిష్ఠానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 210 పాయింట్ల నష్టంతో 78,428 వద్ద రోజును ముగించింది. సెన్సెక్స్, నిఫ్టీలో కేఈఐ ఇండస్ట్రీస్, సీజీ పవర్, సెయిల్, గాడ్రేజ్ ఫిలిప్, నిప్పాన్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి (ఒష్ఘుతీవ ఖుతీనివ్ అవఒం). ఎల్ఐసీ ఇండియా, యూపీఎల్, ప్రెస్టిజ్ ఎస్టేట్, ఒబెరాయ్ రియాల్టీ, డాబర్ ఇండియా మొదలైన షేర్లు నష్టాలు మూటగట్టు కున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 340 పాయింట్లు కోల్పోయింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 187 పాయింట్లు నష్టపోయింది.

# 2030 నాటికి 1.9 ట్రిలియన్ డాలర్లకు భారత ప్రైవేట్ వినియోగ రంగం!




ఢిల్లీ, ఆగస్టు 4: పెరుగుతున్న ప్రజల తలసరి ఆదాయం, శరవేగంగా జరుగుతున్న పట్టణీకరణ, విస్తరిస్తున్న మధ్యతరగతి వర్గం, ఇంటర్నెట్ వినియోగం, డిజిటల్ చెల్లింపుల విప్లవంతో భారత్‌లో ప్రైవేట్ వినియోగం 2030 నాటికి దాదాపు 1.9 ట్రిలియన్ డాలర్లకు (రూ.165 లక్షల కోట్లకు పైగా) చేరుకోనుందని ఖీ×జజ×, డెలాయిట్ (ఖీ×జజ×-ఙవశ్రీశీఱ్‌వ) సంయుక్త నివేదిక వెల్లడించింది.

ఇవాళ (మంగళవారం) ఢిల్లీలో జరిగిన 'ఖీ×జజ× హీూూావీఖ=×గఖ 2026' ప్రారంభ సదస్సులో ఈ అధ్యయన నివేదికను విడుదల చేశారు. 2025 నాటికి దేశంలో 100 కోట్లకు పైగా ఇంటర్నెట్ చందాదారులు ఉండటంతో పాటు, 3.6 ట్రిలియన్ డాలర్ల విలువైన 2,280 కోట్ల (228 బిలియన్) యూపీఐ (ఖ×) లావాదేవీలు జరగడం ఈ వేగవంతమైన వృద్ధికి బలమైన ప్రాతిపదికగా నిలిచాయని నివేదిక పేర్కొంది.

మారిన భారతీయ వినియోగదారుల ఆలోచనా విధానం

భారతీయ వినియోగదారులు కేవలం వస్తువు ధర ఆధారంగా కాకుండా నాణ్యత, ఆరోగ్యం, మానసిక ఉల్లాసం, పర్యావరణ పరిరక్షణ ప్రాతిపదికగా ఉత్పత్తులను ఎంచుకుంటున్నారని నివేదిక స్పష్టం చేసింది. ఖీవీజ+, రిటైల్, ఈ-కామర్స్ రంగాల కంపెనీలు ఈ అవకాశాలను అందుకునేందుకు నాణ్యత, వినియోగదారుల హక్కులు, డిజిటల్ కామర్స్, డేటా సెక్యూరిటీ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని పేర్కొంది.

# స్థిరంగా బంగారం ధరలు.. నేడు మీ నగరంలో పసిడి ధరలు ఇవీ



దేశంలో బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. అమెరికా-ఇరాన్ చర్చల నేపథ్యంలో ముడి చమురు ధరల తగ్గుదల, డాలర్ బలహీనపడటంతో పసిడి పరుగులకు బ్రేకులు పడ్డాయి.

స్థిరంగా బంగారం ధరలు.. నేడు మీ నగరంలో పసిడి ధరలు ఇవీ

దేశంలో బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. అమెరికా-ఇరాన్ చర్చల నేపథ్యంలో ముడి చమురు ధరలు తగ్గడంతో పసిడి పరుగులకు బ్రేకులు పడ్డాయి. గత రెండు సెషన్స్‌లో పసిడి ధరల్లో చెప్పుకోదగ్గ మార్పులు చోటుచేసు కోలేదు. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, మంగళవారం (ఆగస్టు 4) ఉదయం 6.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,220గా ఉంది. 22 క్యారెట్లు 10 గ్రాముల పసిడి ధర రూ.1,32,190 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,08,150గా ఉంది.

# మధుమేహం ఉన్నవారికి వరం విటమిన్ డి.. సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి.




మధుమేహం ఉన్నవారికి వరం విటమిన్ డి.. సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి..

ఎఖ్ఘుఎఱఅ ణ । విటమిన్ డి శరీరానికి అత్యంత అవసరమైన పోషకాలలో ఒకటి. దీనిని సన్‌షైన్ విటమిన్ అని కూడా పిలుస్తారు. ఎముకల ఆరోగ్యం తోపాటు శరీరంలోని అనేక కీలక వ్యవస్థలు సక్రమంగా పనిచేయ డానికి ఇది అవసరం. ఒక అధ్యయనం ప్రకారం విటమిన్ డి క్లోమగ్రంథి (ప్యాంక్రియా స్)లో ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసి, నిల్వ చేసి, విడుదల చేసే బీటా కణాల పనితీ రును మెరుగుపరచడంలో సహాయపడే అవకాశం ఉందని పరిశోధకులు గుర్తిం చారు. దీంతో మధుమేహం చికిత్సలో విటమిన్ డి పాత్రపై కొత్త ఆశలు కనిపిస్తున్నాయి. పరిశోధకుల ప్రకారం శరీరంలో విటమిన్ డి స్థాయిలు ఎక్కువ గా ఉండటం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం తక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. విటమిన్ డి రిసెప్టర్‌ను చురుకుగా చేయడం ద్వారా శరీరంలోని వాపులను తగ్గించే జన్యువుల పనితీరు మెరుగుపడి, ఒత్తిడిలో కూడా బీటా కణాలు మనుగడ సాగించేందుకు తోడ్పడతాయని అధ్యయనం పేర్కొంది. అయితే కేవలం విటమిన్ డి ఒక్కటే బీటా కణాలను పూర్తిగా రక్షించలేదని కూడా పరిశోధకులు వెల్లడించారు.

సూర్యకాంతి తగలాలి..

శరీరంలో విటమిన్ డి లోపం రాకుండా ఉండాలంటే ప్రతిరోజూ కొంతసేపు సూర్యరశ్మిలో గడపడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. రోజుకు కనీసం ఐదు నిమిషాలపాటు ఎండలో ఉండటం వల్ల చర్మంలో ఉండే కొలెస్ట్రాల్‌పై సూర్యుని అతినీలలోహిత కిరణాలు ప్రభావం చూపి విటమిన్ డిగా మారుతుంది. అలాగే వారానికి కనీసం మూడు రోజులైనా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య సూర్యరశ్మి శరీరానికి అందితే విటమిన్ డి స్థాయిలు పెరగడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఆహారంలో విటమిన్ డి సమృద్ధిగా ఉండే పదార్థాలను చేర్చుకోవడం కూడా అవసరం. ముఖ్యంగా పుట్టగొడుగులు, గుడ్డు పచ్చసొన, కాడ్ లివర్ ఆయిల్, కొవ్వు ఎక్కువగా ఉండే చేపలు వంటి ఆహారాల్లో విటమిన్ డి లభిస్తుంది.

ఈ ఆహారాలను తీసుకుంటే..

సోయా పాలు, మజ్జిగ వంటి పానీయాలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం కూడా విటమిన్ డి అందించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. అయితే ఇతర విటమిన్ డి ఫోర్టిఫైడ్ పానీయాలను తీసుకునే ముందు పోషకాహార నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. విటమిన్ డి లోపం ఉన్నట్లు వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయినప్పుడు మాత్రమే వైద్యుల పర్యవేక్షణలో విటమిన్ డి సప్లిమెంట్లను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. స్వయంగా మందులు వాడటం ఆరోగ్యానికి హానికరమవుతుందని హెచ్చరిస్తున్నారు. విటమిన్ డి ఎక్కువగా కాడ్ లివర్ ఫిష్ ఆయిల్, ఎండబెట్టిన షిటాకే పుట్టగొడుగులు, గుడ్లు, పూర్తి పాలతో తయారుచేసిన మజ్జిగ, చెడార్ లేదా పార్మెసన్ చీజ్ వంటి ఆహారాల్లో లభిస్తుంది.

# పుచ్చకాయను ఆహారంలో భాగం చేసుకుంటే బరువు పెరుగుతారా.. వైద్యులు ఏమంటున్నారు..?



పుచ్చకాయ తియ్యగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలను కలిగి ఉంటుంది. ముఖ్యంగా ఇందులో 92 శాతం నీరు ఉండటం వల్ల వేడి వాతావరణంలో శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. తీపి ఎక్కువగా ఉండటంతో పుచ్చకాయ తింటే బరువు పెరుగుతామని చాలామంది భావిస్తారు.

పుచ్చకాయను ఆహారంలో భాగం చేసుకుంటే బరువు పెరుగుతారా.. వైద్యులు ఏమంటున్నారు..?

పుచ్చకాయ తియ్యగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలను కలిగి ఉంటుంది. ముఖ్యంగా ఇందులో 92 శాతం నీరు ఉండటం వల్ల వేడి వాతావరణంలో శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. తీపి ఎక్కువగా ఉండటంతో పుచ్చకాయ తింటే బరువు పెరుగుతామని చాలామంది భావిస్తారు. అయితే ఇందులో కేలరీలు తక్కువగా ఉండటంతోపాటు బరువు తగ్గించే లక్షణాలు కూడా ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. పరిమితంగా



తీసుకుంటేనే దీని ప్రయోజనాలను పూర్తిగా పొందవచ్చు. పుచ్చకాయలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. అంతేకాకుండా ఇందులో కొలెస్ట్రాల్ ఉండదు. బరువు తగ్గాలనుకునే వారు తక్కువ కొవ్వు ఉన్న ఆహారాలను ఎంచుకోవాలని సూచిస్తారు. ఈ కోణంలో పుచ్చకాయ మంచి ఎంపికగా చెప్పవచ్చు.

కేలరీలు చాలా తక్కువ..

పుచ్చకాయలో కేలరీలు కూడా చాలా తక్కువగా ఉంటాయి. ఒక కప్పు పుచ్చకాయలో కేవలం 46 కేలరీలు మాత్రమే ఉంటాయి. బరువు తగ్గాలంటే తీసుకునే కేలరీల కంటే ఖర్చు చేసే కేలరీలు ఎక్కువగా ఉండాలి. పుచ్చకాయలో 92 శాతం నీరు ఉండటం వల్ల తక్కువ కేలరీలతోనే కడుపు నిండిన భావన కలుగుతుంది. అలాగే తగినంత నీరు తీసుకోవడం జీవక్రియను (మెటబాలిజం) మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. పుచ్చకాయలో ఉండే సిట్రులిన్ అనే అమినో ఆమ్లం శరీరంలో అర్జినైన్‌గా మారుతుంది. అర్జినైన్ శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గించి కండరాల నిర్మాణానికి తోడ్పడుతుందని వైద్యులు చెబుతున్నారు. వ్యాయామంతో పాటు సరైన ఆహారం తీసుకుంటేనే ఆశించిన ఫలితాలు వస్తాయి. పుచ్చకాయలో విటమిన్లు సి, ఎ, బి5, బి6తో పాటు మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన శక్తిని అందించి వ్యాయామం చేయడానికి సహాయపడతాయని పేర్కొంటున్నారు.

జీర్ణ సమస్యలకు చెక్..

పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉంటుంది. దీంతో మధ్య మధ్యలో అనారోగ్యకరమైన చిరుతిండ్లు తినాలనే కోరిక తగ్గి, అధికంగా తినకుండా నియంత్రించుకోవడానికి ఉపయోగపడుతుంది. పుచ్చకాయలో కొవ్వు, కొలెస్ట్రాల్ తక్కువగా ఉండగా, పీచు పదార్థం మాత్రం ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు మలబద్ధకం సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగించి బరువు నియంత్రణకు తోడ్పడుతుంది. అయితే పుచ్చకాయను కూడా పరిమిత మోతాదులోనే తీసుకోవాలి. ఇందులో కేలరీలు తక్కువగా ఉన్నప్పటికీ సహజ చక్కెరలు ఉంటాయి. అందువల్ల రోజుకు రెండు కప్పుల వరకు మాత్రమే తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. దీనిని మధ్యాహ్నపు చిరుతిండిగా లేదా వ్యాయామం అనంతరం తీసుకోవచ్చు.



## డీప్‌ఫేక్ ఫోటోలపై మృణాల్ ఆగ్రహం

తక్షణంతొలగించకపోతేచర్యలు

కృత్రిమ మేధను దుర్వినియోగం చేసి సృష్టించే డీప్‌ఫేక్ ఫొటోలు సెలబ్రిటీలను ఇబ్బంది పెడుతూనే ఉన్నాయి. ఇప్పుడు నటి మృణాల్ ఠాకూర్ ఈ డీప్‌ఫేక్ బారిన పడ్డారు. ఇటీవల ఎక్స్‌లోని ఒక పేజ్‌లో మృణాల్ మార్ఫింగ్ ఫొటోలు కన్పించాయి. అవి క్షణాల్లో వైరల్‌గా మారాయి. తాజాగా వీటిపై నటి స్పందిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నా డీప్‌ఫేక్ ఫొటోలను క్రియేట్ చేసి వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం చట్టవిరుద్ధం. ఇలాంటి పనులు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. తక్షణమే వాటిని తొలగించండి. లేదంటే న్యాయపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని మృణాల్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇకపై ఈ ఫొటోలను ఎవరు షేర్ చేసినా.. వారిపై కూడా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. గతంలో రష్మికతో పాటు పలువురు హీరోయిన్లు ఇలాంటి ఏఐ ఆధారిత డీప్‌ఫేక్ కంటెంట్ బారిన పడిన విషయం తెలిసిందే. ఈ కేసుల్లో కొందరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నాటి ఫొటోలపై పలువురు ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అత్యంత హేయమైన చర్య అని అన్నారు. టెక్నాలజీ దుర్వినియోగం కాకుండాఉండటానికి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## శూర్పణఖ పాత్ర సంక్లిష్టమైనది: రకుల్



మిను పెన్నడూ చేయని శూర్పణఖ అనే కొత్త పాత్రతో 'రామాయణ' సినిమాలో అలరించడానికి రకుల్ ప్రీత్ సింగ్ సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే ఓ అభిమాని 'మీరీ పాత్రను అంగీకరించడానికి కారణమేంటని అడగ్గా.. దీనికి సామాజిక మాధ్యమాల వేదికగా బదులిస్తూ.. ఓ పోస్ట్ పెట్టింది రకుల్. శూర్పణఖ పాత్రను ఒప్పుకోవడానికి కారణం ఆమెలోని సంక్లిష్టత. చరిత్ర తరచుగా ఆమెను కేవలం ఒకే ఒక్క ఘట్టం ద్వారా మాత్రమే గుర్తుంచుకుంటుంది. కానీ ఆమె కథ వెనుక అంతకు మించి ఎన్నో విషయాలు దాగి ఉన్నాయి. ఒక నటిగా ప్రేక్షకుల్లో ఇప్పటికే ఉన్న పాత ఆలోచలను, అభిప్రాయాలను మార్చేలా ఉండే వైవిధ్యమైన పాత్రలు చేయడం నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది. అందుకే ఈ ఛాలెంజింగ్ పాత్రకు ఒకే చెప్పా. 'రామాయణ' థియేటర్లలోకి వచ్చినప్పుడు ప్రేక్షకులు ఈ శూర్పణఖ పాత్రను ఒక కొత్త కోణంలో, విశాలమైన మనసుతో అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నానని ఆ పోస్ట్‌లో పేర్కొంది.

## రామాయాణపై అనుమానాలు ఉన్నాయి



**విడుదలకు ముందే చూపిస్తే మంచిది**

నితీశ్ తివారీ దర్శకత్వంలో భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న 'రామాయణ' చిత్రం విడుదలకు ముందే వివాదంలో చిక్కుకుంది. దిల్లీలోని శ్రీ రామ్‌లీలా మహాసంఘ్ అధ్యక్షుడు అర్జున్ కుమార్ ఈ సినిమాపై ఆందోళనను వ్యక్తం చేస్తూ.. చిత్ర బృందానికి లేఖ రాశారు. సినిమా విడుదలయ్యే ముందే తమకు చూపించాలని.. లేదంటే నిరసనలు ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ చిత్రం హిందూ మత విశ్వాసాలను, మనోభావాలను దెబ్బతీసేలా ఉండకూడదనే ఉద్దేశంతో లేఖ రాస్తున్నట్లు అర్జున్ కుమార్ వివరించారు. టీజర్, ట్రైలర్ చూసిన తర్వాత తమకు కొన్ని విషయాల్లో అసంతృప్తి కలిగిందని ఆయన తెలిపారు. 'మేము ఈ సినిమాను స్వాగతిస్తున్నాం. లక్షలాది మంది ప్రజలు దీనిని చూడాలని కోరుకుంటున్నాం. రామ్‌లీలా కమిటీ సభ్యుల కోసం ఉచిత ప్రదర్శనలను కూడా ఏర్పాటు చేస్తాం. అయితే, ట్రైలర్ మాకు కొంత బాధ కలిగించింది. అందులో కొన్ని భావోద్వేగాలు సరిగ్గా లేవని మాకు అనిపించింది. అలాగే, నటీనటుల కాస్ట్యూమ్స్ కూడా కొన్ని సన్నివేశాల్లో ఆమోదయోగ్యంగా లేవు. అందుకే ఈ సినిమా విడుదలకు ముందు మాకు కచ్చితంగా చూపించాలని డిమాండ్ చేశారు. గతంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాలోని కొన్ని సన్నివేశాల విషయంలో వచ్చిన వ్యతిరేకత నేపథ్యంలో.. ఈసారి ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. 'రామాయణ' సినిమాలో కొన్ని సన్నివేశాలు/సంభాషణలు అభ్యంతరకరంగా ఉండే అవకాశం ఉందనే సమాచారం తమకు అందిందని, అందుకే ముందుగానే స్క్రీనింగ్ నిర్వహించి వాటిని తొలగించాలని కోరుతున్నట్లు చెప్పారు. ఒకవేళ తమ అభ్యర్థనను మేకర్స్ పట్టించుకోకుండా.. సినిమాలో అభ్యంతరకర అంశాలు ఉంటే థియేటర్‌లలో నిరసనలు చేపడుతామని అర్జున్ కుమార్ హెచ్చరించారు.

## కరుప్ప విడుదల సమయంలో ఆర్థిక ఇబ్బందులు




**జ్యోతికి సమయానికి ఆదుకుందన్న సూర్య**

ఇటీవల 'కరుప్పు'తో విజయాన్ని అందుకున్నారు అగ్ర కథానాయకుడు సూర్య. అయితే ఈ సినిమా సమయంలో ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందులను, ఆ క్లిష్ట సమయంలో తన భార్య జ్యోతిక అందించిన మద్దతును తాజాగా గుర్తు చేసుకున్నారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సూర్య ఈ అంశంపై మాట్లాడారు. కరుప్పు సినిమా విడుదలకు ముందు చివరి నిమిషంలో ఆర్థిక పరమైన, పంపిణీ సమస్యలు ఎదురయ్యాయి. ఆ సమయంలో సినిమాను థియేటర్లలో ప్రదర్శించడం కోసం అదనపు రుణాలు తీసుకోవాల్సి వచ్చింది. అది మా కుటుంబానికి పెద్ద రిస్క్. కానీ, జ్యోతిక నాపై ఉంచిన నమ్మకమే నేను ధైర్యంగా ముందడుగు వేసేలా చేసింది. ఆ రిస్క్ విషయంలో ఆమె నాకు కొండంత అండగా నిలిచిందని సూర్య పేర్కొన్నారు. దీనిపై ఇదే ఇంటర్వ్యూలో జ్యోతిక స్పందిస్తూ.. ఆ సినిమా విషయంలో పూర్తి ఘనత సూర్యకే చెందుతుందన్నారు. నేను ఈ ప్రశంసను స్వీకరించను. మేము ఏ నిర్ణయమైనా కలిసే తీసుకుంటాం. పిల్లల పెంపకం విషయంలోనూ మేమిద్దరం ఎప్పుడూ ఒకే అభిప్రాయంతో ఉంటాం. ముందు మేం చర్చించుకుని తర్వాత పిల్లలకు వివరిస్తాం అని తెలిపారు. ఇక 'కరుప్పు' గురించి సూర్య మాట్లాడుతూ.. ఆర్.జే బాలాజీ ఈ ప్రాజెక్ట్ కోసం దాదాపు రెండున్నర సంవత్సరాలు కష్టపడ్డారని అన్నారు. ఈ సినిమా విజయం చాలా మంది జీవితాలను మార్చేసిందని తెలిపారు. ఫైనాన్షియర్లు కూడా సహకరించారని వెల్లడించారు. సూర్య, త్రిష ప్రధానపాత్రల్లో తెరకెక్కిన 'కరుప్పు' చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లకు పైగా వసూలు చేసి విజయాన్ని సొంతం చేసుకుంది.

## సల్మాన్ రెమ్యూనరేషన్ ముఖ్యం కాదు



**మంచి సినిమా నిర్మించాలన్నదే లక్ష్యం**

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్, టాలెంటెడ్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా సినిమాకు సంబంధించి వస్తున్న వార్తలపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈ చిత్రంలో నటించేందుకు సల్మాన్ ఖాన్ తన పారితోషికాన్ని భారీగా తగ్గించుకున్నారంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. అయితే ఆ వార్తలను సినిమా నిర్మాతలు తాజాగా ఖండించారు. ఆ ప్రచారమంతా పూర్తిగా నిరాధారమైనదని స్పష్టం చేశారు. ఇలాంటి ఊహాగానాలపై స్పందించడం కంటే, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమా అనుభూతిని అందించడమే తమ ప్రధాన లక్ష్యమని మేకర్స్ పేర్కొన్నారు. ఎస్‌విసి 63'గా పిలవబడుతున్న ఈ సినిమా ప్రస్తుతం అత్యంత కీలకమైన ముంబై యాక్షన్ షెడ్యూల్‌కు సిద్ధమవుతోంది. 2027 ఈద్ కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతుండగా, ఇందులో భాగంగా ఆగస్టు 6 నుంచి ముంబైలో భారీ యాక్షన్ షెడ్యూల్ ప్రారంభం కానుంది. దాదాపు ఆరు వారాల పాటు సాగనున్న ఈ షెడ్యూల్‌లో మూడు భారీ యాక్షన్ సీక్వెన్స్‌లతో పాటు వందలాది మంది జూనియర్ ఆర్టిస్టు లతో కూడిన పెద్ద ఎత్తున క్రౌడ్ సీన్స్ చిత్రీకరించనున్నారు. సెప్టెంబర్ అంతటా ఈ షూటింగ్ కొనసాగనుండగా, అక్టోబర్ నాటికి యాక్షన్ పార్ట్ మొత్తాన్ని పూర్తి చేయాలని చిత్ర యూనిట్ టార్గెట్ పెట్టుకుంది. సల్మాన్ ఖాన్ స్టంట్స్‌తో పాటు జనాల మూవ్‌మెంట్ కూడా చాలా కీలకంగా ఉండే ఈ షెడ్యూల్‌లో ప్రముఖ నటి నయనతార కూడా యూనిట్‌తో చేరనున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా 120 కోట్లకు పైగా రెమ్యునరేషన్ తీసుకునే సల్మాన్ ఖాన్, ఈ సినిమా కోసం దానిని సుమారు 70 కోట్లకు తగ్గించుకున్నారని, నిర్మాత రఫీ కాజీతో ఉన్న స్నేహం కారణంగానే ఈ ఫీజు తగ్గింపు జరిగిందని గతంలో వార్తలు వచ్చాయి. అయితే వీటిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేనప్పటికీ, ఇప్పుడు మేకర్స్ ఆ వార్తలను పూర్తిగా కొట్టిపారేశారు.